
# ఐక్య ఉపాధ్యాయ

సంపుటి 4 ★ సంచిక 5 ★ మే 1978

పథకంమీద పథకం
వేస్తున్నారు దొరలు!
అంగుళమైనా
అవనికి
దిగనంటున్నాయి
ధరలు!




రు. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

## ప్రమోషన్‌లో అన్యాయం

నన్ను మొదటపంచాయితీసమితిఅప్పర్ ప్రైమరీస్కూలులో ఎస్.యస్.యల్.సి, బి.ఇడి మరియు హెడ్‌మాష్టరుగా ది 22-10-70 న నియమించినారు. కాని 1971 సంవత్సరం మార్చిలో యన్.జి.వోలు మరియు ఉపాధ్యాయుల 57 రోజుల సమ్మె సమయంలో గవర్నమెంటు యల్.ఆర్.నెం. 1413/సి 2/71-1 విద్య 10-1-71 ప్రకారము తాత్కాలిక ఉద్యోగులను తొలగించమని యున్నందున సమితివారు నన్ను తొలగించినారు, కాని జి.ఓ. యం. యస్. నెం. 917 విద్య తేది 24-6-71 1వ పేరా ప్రకారం ఉద్యోగములనుండి తొలగించిన ఉపాధ్యాయులను మరల వారివారి పోస్టులలో తక్షణం నియమించమని ఆర్డరు యిచ్చియున్నారు. కాని నన్ను బి.ఇడి. పోస్టులో తిరిగి పై ఆర్డరు ప్రకారం నియమించక నా పోస్టులో వేరొక టీచరును ప్రమోషను ఇచ్చుచు నియమించినారు. నన్ను ఆ తరువాత 1971 లో సెకండరీగ్రేడ్ పోస్టులో నియమించినారు. అందువలన నాకు చాలా అన్యాయం జరిగినది. నాకు 1976 జూన్‌లో జిల్లా-పరిషత్‌వారు బి. ఇడి అసిస్టెంటుగా ప్రమోషను ఇచ్చారు. ఇప్పుడు నాకంటే చాలా జూనియర్సు బేసిక్ పే చాలా ఎక్కువగానున్నది. అందువలన నేను నష్టపోయిన బి.ఇడి. జీతము మరియు 1971 నుండి 1976 జూన్ వరకు చేసిన సెకండరీ గ్రేడు సర్వీసును బి.ఇడి. సర్వీసుగా ఆదే పోస్టులో కంటిన్యూ చేస్తూ ఆర్డర్సు ఇచ్చుటకు ప్రభుత్వమువారిని కోరుచున్నాను.

— రావిపాటి లక్ష్మయ్య, బి.యస్‌సి., బి.ఇడి.
చినలింగాయపాలెం, గుంటూరుజిల్లా.

## స్టే ఆర్డర్లు రద్దుపరచాలి

నేను సెకండరీగ్రేడు టీచరు ఉద్యోగము ప్రారంభించి స్వయంకృషితో అనేక వ్యయప్రయాసలకోర్చి యం.ఏ.,బి.ఇడి. హిందీ విశారదవరకు ప్రైవేటుగా చదివియుంటిని. బి.యిడి. పూర్తి చేసి యిప్పటికి 10 సంవత్సరములు పూర్తిఅయినది తెలుగు గ్రేడు I పండిట్‌గాగాని, హిందీ పండిట్‌గాగాని పనిచేయుటకు పూర్తి అర్హతను సంపాదించుకొని యుంటూ సెకండరీగ్రేడు పోస్టునందే ఉద్యోగము చేయుచున్నాను

నేను ఎయిడెడ్ యాజమాన్య పాఠశాలయందు ఒకే ఒక హిందీ పోస్టుగల యుపి స్కూలునందుండుటచే సీనియారిటీని బట్టి హెడ్మాష్టరు నియామకము జరుగుమని శ్రీ డైరెక్టరుగారి ఉత్తర్వులుండగా దానిని అసలు పరమునయందు పాఠశాల యాజమాన్యమువారు జాప్యము చేయుటవలన డైరెక్టరుగారిచే యిప్పటికి 3 సంవత్సరములనుండి స్టే చేయబడి యింతవరకు ఎట్టి న్యాయము జరుగకుండా ఉండుటచే నేను అనేకవిధములుగా ఆర్థిక మానసిక నష్టములు అనుభవించుచున్నాను. కావున స్టే తొలగించి నాకు న్యాయముగ్గజేయగోరుచున్నాను.

— పి. జాన్ సుదర్శనరావు, అవనిగడ్డ, కృష్ణాజిల్లా.

## అభిప్రాయాలు

మార్చినెల సంచిక వివిధ రకాల శీర్షికలతో అత్యాకర్షణీయంగాఉంది. పత్రిక ప్రతినెలా 15వ తేదీలోగా వచ్చేట్టుచూడండి. ప్రశ్నలు-జవాబులు శీర్షికను కనీసం మరో పేజీఅయినా పెంచండి.

— సి.హెచ్. రోశయ్య, లింగగూడెం.

ముచ్చటైన ముఖచిత్రంతో ఏప్రియల్ సంచిక యథార్థ ప్రతిబింబంగా ఉంది. నిజంకథ 'చచ్చినవాడికా ఉద్యోగం' నిజంగా నిజం. (ఆ) కలికాలం గేయం కలికాలపు తత్వాలను వ్యంగ్య ధోరణిలో ఎండగట్టింది. రచయితకు అభివందనలు. అలాగే 'పాములు - నిచ్చెనలు' నేటి విద్యావిధానాన్ని కళ్ళముందు పెట్టింది.

— వై. వెంకట్రావు, వేటంగి

---

ఖమ్మం సమితి : ఖమ్మం సమితిశాఖ నూతన కౌన్సిల్ సమావేశం ది 6-4-1978 న జిల్లాసంఘ కార్యాలయంలో జరిగింది. శ్రీ పి. సత్యనారాయణగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ సి. హెచ్. రాజారావు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు యన్. సత్యనారాయణ, కె. పాపారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. నర్సయ్య, కార్యదర్శులుగా శ్రీయుతులు ఇ. వెంకయ్య, యం. డి. అబ్దుల్ నబీగార్లు మరి 8 మంది కార్యవర్గ సభ్యులుగా, 8 మంది జిల్లా కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు.

---

## జాప్యం ఎందుకు?

మా తండ్రిగారైన మన్నవ రామారావుగారు రిటైర్డు హైయర్‌గ్రేడ్ టీచరు. వారు 4-9-68 తేదీన రిటైరు అయినారు, వారికి ఎయిడెడ్ స్కూలులో పనిచేయుటవలన పి.యఫ్. మొత్తం ఇచ్చినారు. కాని గవర్నమెంటువారుఇచ్చు కంట్రిబ్యూషను ఇంత వరకు ఇచ్చియుండలేదు. వారు రిటైరు అయి సుమారు 10 సంవత్సరములు కావచ్చుచున్నను ఇంతవరకు రాలేదు. దానిపై నేను డి.ఇ.ఓ. ఆఫీసు శ్రీకాకుళంజిల్లా కలుసుకొనగా మాతండ్రిగారు బ్రతికియున్నట్లు సర్టిఫికెట్, డెప్యూటీ ఇన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్సు, పర్యారుచేత పంపించమని చెప్పినారు. ఇన్‌స్పెక్టరు గారు, సదరు సర్టిఫికెట్‌ను ప్రొడ్యూస్‌చేసి తరువాత రెండుపర్యాయములు రిమైండర్సు డి.ఇ ఓ ఆఫీసుకు పంపియున్నారు

గవర్నమెంటుపెన్షన్ తీసుకునేవ్యక్తి (ప్రతినెలా) బ్రతికియున్నట్లు సర్టిఫికెట్ కావలయునా? అంతకరక్షుగా రూల్సు ఉన్నప్పుడు, మా తండ్రిగారికి రావలసిన బకాయి వారి కష్టార్జితము వారు బ్రతికియుండగా తీసుకొనుటకు నోచుకోలేదా? రిటైరుకాబడి 10 సంవత్సరములు కావచ్చుచున్నను ఇంత జాప్యం చేయుటలో ఉద్దేశ్యము అర్థంకాదు. మా తండ్రిగారు వృద్ధులు. 70 సంవత్సరముల వయసులో ఆఫీసులకివెళ్ళి కలుసుకొని చెప్పుకొనే స్థితిలో లేరు. కాన మా తండ్రిగారికిరావలసిన గవర్నమెంటు కంట్రిబ్యూషనును త్వరలో ఇప్పించగోరుచున్నాం.

— మన్నవ రామకృష్ణారావు, ఇనగల్లు.

IUV01A137

IKYA UPADHYAYA

Life Subscription 116-00
Yearly ,, 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం:
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 4 మే 1978 సంచిక 5

## సంపాదకీయం

## 8 + 4

మళ్ళీ అంకెల గారడీ!

తంతుగా తయారైన పేరడీ!

విద్యారంగ సంక్షోభాన్ని పరిష్కరించలేని కళ్ళ నీళ్ళ తుడుపు అరడి!

—ఆ అంకెల గారడీలో ఓ భాగమే కేంద్ర విద్యామంత్రి ప్రకటించిన 8 + 4 పద్ధతి.

'పధ్నాలుగేళ్ళ వయసు వచ్చేవరకు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యాబోధన జరగాలని రాజ్యాంగం ఆదేశిస్తున్నదట!

విద్య సక్రమంగాసాగిస్తే పధ్నాల్గవయేట విద్యార్థి ఎనిమిదవ తరగతికి చేరుకొంటాడట!

రాజ్యాంగ ఆదేశకసూత్రాన్ని అమలుపరచటానికి ఈ పద్ధతి సులభంగా ఉంటుందట!

అందుకని 8 + 4 పద్ధతి ప్రవేశపెట్టాలట!

విద్యామంత్రుల సభలో దాన్ని చర్చిస్తారట!

కమిటీలు నియమిస్తారట!

సదస్సులట! గోష్ఠులట!

—ఇలావుంది తంతు

ఇదంతా పాతపాట.... పాచిపాట!

ముప్పైయేళ్ళ కాంగ్రెసు పాలనలో రాజ్యాంగాదేశం ఆదేశంగానే వుంది.

అప్పటది అమలు జరిగిందీ లేదు

ఇప్పుడీమార్పు వలన ఒరిగేదీ వుండదు

ఓ ప్రక్క "ఉచిత నిర్బంధ విద్యావిధాన"మంటూ ఉద్ఘాటన.

మరోప్రక్క "ప్రాథమికవిద్య సార్వజనీనం చేయా"లంటూ ఉద్బోధ.

ఓ ప్రక్క 'విద్య సక్రమంగాసాగించే అవకాశాలు కల్పించా' లనటం

ఇంకోప్రక్క దానికి కావలసిన మౌలిక సాంఘిక, ఆర్థిక మార్పులపట్ల నిర్లక్ష్యం వహించటం

అందుకే ఇది అంకెల గారడీ!

ప్రజల కళ్ళనీళ్ళు తుడిచే పైపైపూతల పేరడీ!

నిజంగా నిర్బంధ ప్రాథమికవిద్య అమలు పరచటమంటే పిల్లలకు పాఠశాల వసతుల్ని కల్పించటమే కాదు.

ఆ విద్యను అభ్యసించేందుకు అవసరమైన భౌతికపరిస్థితులు కూడా కల్పించాలి.

పిల్లల సంపాదనమీద ఆధారపడకుండా కోట్లాది కుటుంబాలను ఆర్థిక దుస్థితినుండి బయటబడేట్టు చేయాలి.

కనీసం రెండుపూటలా తిండిపెట్టి పిల్లలు చదువుకోటాని కయ్యే వనరులు, వసతులు కల్పించాలి.

ఈ మౌలికమైన మార్పులులేనిదే ఏ సంస్కరణ అయినా అంకెలగారడీయే అవుతుంది. తంతుగానే తేలుతుంది.

ఏ మార్పయినా ఉన్నస్థితినుండి ఉద్ధరించేదిగా వుండాలి.

విద్యాబోధనను మరింత మెరుగుపరిచేదిగా వుండాలి.

విద్యా ప్రమాణాలను పెంపొందించేదిగా వుండాలి.

విజ్ఞాన ధనులుగా, ఉత్తమ పౌరులుగా రూపొందాలనే తహతహ బాలబాలికల్లో రేకెత్తించేదిగా ఉండాలి.

ఉన్నతాదర్శాలు లక్ష్యంగా ఉత్తేజపరిచేదిగా ఉండాలి.

తమ కాళ్ళమీద తాము నిలబడటానికి వీలయ్యేదిగా ఉండాలి.

అన్నిటికంటె మించి సామాజిక స్పృహను కల్గించి, జాతి ప్రయోజనాలకు అంకితం గావటానికి ప్రోత్సహించేదిగా ఉండాలి.

పై లక్ష్యాల కనుగుణంగా మౌలికమైన సామాజిక, ఆర్థిక మార్పులు అమలులోకి తేవాలి.

అప్పుడే ఏ మార్పుకైనా అర్థముంటుంది.

అప్పుడే విద్యారంగంలో తీవ్రమౌతున్న సంక్షోభం సమసిపోయి సంక్షేమం కలుగుతుంది.

---

## "డిగ్రీ"

### శ్రీ కొల్లూరి సూర్యనారాయణమూర్తి

"డిగ్రీ" ఉన్నోడికి
"హంగ్రీ" ఉందంటే
నేను నమ్మలేదు
నేనూ "డిగ్రీ" పుచ్చుకున్నాకా
"ఎగ్రీ" అవక తప్పిందికాదు!

ఈలోకం ........

పేరు చివర "ఎం.ఏ" చూసి
పేరు ఉన్నాణ్ణి అనుకొంది!
ఊరి చివర గుడిశ చూసి
ఊరు పేరు లేనోణ్ణి అనుకొంది!

# శాసన మండలికి శ్రీ జి. లక్ష్మయ్యగారిని గెలిపించండి: ఖమ్మం యు. టి. యఫ్. కౌన్సిల్ పిలుపు

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్, ఖమ్మంజిల్లా యూనిట్ నూతన కౌన్సిల్ సమావేశం శ్రీ జి. లక్ష్మయ్యగారి అధ్యక్షతన 30-4-78న ఖమ్మం గుమాస్తాల సంఘ భవనంలో జరిగింది. తూర్పుతెలంగాణా ఉపాధ్యాయనియోజకవర్గానికిజూలైలో జరుగనున్న ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ జి. లక్ష్మయ్యగారిని గెలిపించాలని కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. శ్రీ పి సత్యనారాయణగారు కన్వీనర్‌గా ఎన్నికల కమిటీ ఏర్పడింది.

నూతన సంవత్సర కార్యవర్గానికి ఈ దిగువ పేర్కొనిన వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు : శ్రీ జి. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి : శ్రీ ఆర్. పురుషోత్తంరావు, ఉపాధ్యక్షులు : శ్రీయుతులు వి. మల్లిఖార్జునరావు, డి. రామచంద్రయ్య, జి. లోహిదాసు, కార్యదర్శులు : శ్రీయుతులు వి.ఎల్. నర్సింహారావు, టి. వెంకట్రావు, సి. సుదర్శన శాస్త్రి.

గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రూరల్ అలవెన్సు యివ్వాలనీ, కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువుభత్యం పెంచాలనీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మాదిరిగా ఉద్యోగులందరికీ ఒక నెలవేతనం బోనస్‌గా చెల్లించాలనీ, కొఠారి కమీషన్ సూచించినట్లుగా అన్ని మేనేజిమెంట్ల క్రిందగల విద్యాసంస్థలను ఒకే మేనేజిమెంటు క్రిందకు తీసుకురావాలనీ మొదలైన తీర్మానాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది.

మధిర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ పుల్లారావుగారిని మధిర బస్‌స్టాండ్‌లో అకారణంగా దుర్భాషలాడి అవమానించిన మధిర సబ్‌ఇన్‌స్పెక్టరుపై తక్షణమే తగు చర్యలు గైకొనాలని కౌన్సిల్ డిమాండ్‌చేస్తూ తీర్మానించింది.

పరీక్షల పర్యవేక్షకులుగా పనిచేస్తున్న శ్రీ సుబ్రహ్మణ్యశర్మగారిపై జరిగిన దౌర్జన్యాన్ని గర్హిస్తూ కౌన్సిల్ తీర్మానించింది.

ఖమ్మం సిద్ధారెడ్డి కాలేజీనుండి అక్రమంగా బర్తరఫ్ చేయబడిన ఆరుగురు లెక్చరర్సును పునర్నియామకం చేయాలనికోరుతూ కౌన్సిల్ తీర్మానించింది.

## శ్రీ జి. లక్ష్మయ్యగారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ కొత్తగూడెంలో ఎన్నికల ప్రచారం

1978 జులైలో శాసనమండలికి తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ నియోజక వర్గానికి జరగబోయే ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా, యు. టి. యఫ్. మద్దతుతో పోటీ చేస్తున్న శ్రీ జి. లక్ష్మయ్యగారిని గెలిపించడానికి యు.టి.యఫ్. కొత్తగూడెం సమితి శాఖ తన ప్రచారకృషిని ముమ్మరంగా కొనసాగిస్తున్నది.

శ్రీ లక్ష్మయ్యగారు తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించుకొన్న వెంటనే కొత్తగూడెం సమితికి వారిని ఆహ్వానించి వీలైనంత ఎక్కువమంది ఉపాధ్యాయ ఓటర్లకు పరిచయంచేసి మొదటి ఓటు అభ్యర్థించారు. ఈ సమితిలో శ్రీ లక్ష్మయ్యగారు ది. 4-4-78 న తమ ఎన్నికల ప్రచారం ప్రారంభించి కొత్తగూడెంలో జూనియర్ కళాశాల, రూలీలైన్ హైస్కూలు, సింగరేణి కాలరీస్ బాలికోన్నత పాఠశాల, రవి బాలనికేతన్ మొదలైన పట్టణ పాఠశాలలను, అనంతరం గ్రామ ప్రాంతాల పాఠశాలలైన చంద్రుగొండ, మద్దుకూరు, ఎర్రగుంట, పెనుబల్లి, అన్నారుగూడెంలను సందర్శించి స్థానిక ఉపాధ్యాయ ఓటర్లను కలసి తాము పోటీచేస్తున్న ఉద్దేశాలు,లక్ష్యాలు వివరించడం జరిగింది.

మరునాడు శ్రీ రామచంద్ర ఉన్నత పాఠశాలల సంస్థలు రామవరం, సెయింట్ మేరీస్, పాల్వంచ పాఠశాలలకు వెళ్ళిఓటర్సును ఉపాధ్యాయ ఉద్యమాభిలాషులను, అభిమానులను పెక్కుమందిని కలసి మొదటి ఓటు వాగ్దానం పొందడం జరిగింది. ఈరెండురోజుల ప్రచార కృషిలో శ్రీ లక్ష్మయ్యగారికి యు.టి.ఎఫ్ పక్షాన సర్వశ్రీ పి. సత్యనారాయణ, ఆర్. శ్రీరాములు, యస్. జానకిరామారావు గారలు వెంటవుండి తోడ్పడ్డారు. ఈ పర్యటనలో శ్రీలక్ష్మయ్యగారి అభ్యర్థిత్వంపట్ల సర్వత్రా హర్షామోదాలు వ్యక్తం కావటమే కాకుండా పలువురు ముఖ్యులు ముందుకువచ్చి. వారిని బలపరచేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.

ఇతర జిల్లాలు సందర్శించే ఒత్తిడి కార్యక్రమాలవల్ల శ్రీ లక్ష్మయ్యగారు వెళ్ళిపోయినా 6వ తేదీ నుండి యు.టి.యఫ్. కొత్తగూడెం శాఖ తన ప్రచారకృషిని మరింత ఉధృతంచేసి ఏనుకూరు, జూలూరుపాడు, గౌతంపూర్, సెయింట్ జోసఫ్ ఉన్నతపాఠశాలల ఉపాధ్యాయులను కలిసి శ్రీ లక్ష్మయ్యగారి త్యాగశీలతను, సేవానిరతిని వివరించిచెప్పి వారికి మొదటిఓటు వేయడానికి పలువురి వాగ్దానాలు పొందడం జరిగింది.

కొత్తగూడెం సమితి యు. టి. యఫ్. కార్యకర్తలు శ్రీ లక్ష్మయ్యగారిని బలపరుస్తూ ఎన్నికల ప్రచారం ఒకప్రక్కన సాగిస్తూనే అర్హతగల ప్రతి ఉపాధ్యాయుణ్ణి ఓటరుగా నమోదుచేయించే కార్యక్రమంకూడా చేపట్టినారు. శ్రీ లక్ష్మయ్యగారి ఎన్నికల నిధికి రెండువేల రూపాయలు సమకూర్చి పెట్టాలని కోటాలు తీసుకొని ఇప్పటికే 800 రూ. సేకరించటం జరిగింది.

## శ్రీ లక్ష్మయ్యగారి విజయాన్ని కాంక్షిస్తూ విరాళాలు

తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గంలో శ్రీ జి. లక్ష్మయ్యగారి విజయాన్ని కాంక్షిస్తూ మొట్టమొదటిగా అమలాపురం యు. టి. యఫ్. ఎగ్జామినేషన్ సెంటర్ నుండి కుమారి ఎ. వెనోరా రు. 116/- పంపేరు. ఆకివీడు సెంటర్ రు. 105/-, భీమవరం శాఖ రు. 116/- విరాళాలు పంపేరు. వారి నాదర్శంగా రాష్ట్రంలోని శాఖలన్నీ విరాళాలు పంపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

★




# రిటైర్డు టీచర్!!

—శ్రీ యస్. ఆర్. కడలి, వేంద్ర

ఒకానొక.... దీనుడైన,
రిటైర్డు టీచర్ కనిపించ....
ఫైర్డు ఫ్యూచర్ అనిపించ-
నా కలమిట్లు కదలింది!
నాకొక పోలిక మెదిలింది!!
"గానుగెద్దు" జీవితమిది!
తెలగపిండి ముక్క జీతమిది!!
పెట్టు తెలగపిండి ముక్కకు
నెట్టుకుపోవు ముందుకు!
శక్తిమీర ముమ్మందుకు!
అరుగు కాళ్ళు గిట్టలు!
తరుగు జీవితపు మెట్టులు!
ఏదో.... ఆశతో.... లొట్టలు!
రోజూ వీపునిండ తట్టులు!!
పాటుపడు కొన్నాళ్ళు....
పాటుపడని మర్నాడు
లేదు మేత; లేదు జిత!
కడుపుకోత; కాకులకు మేత!
ఇంకేమని.... వ్రాయను రాత!

## వ్యక్తికి బహువచనం శక్తి!

— శ్రీ కె. కేశవరెడ్డి, పెదకూరపాడు

విడివిడిగాచూస్తే ఒక్కొక్కడూ వ్యక్తే
వ్యక్తుల పదుగురూ కలిస్తేనే శక్తి!
ఈ శక్తి..........
మనిషిమీద మనిషి సవారుచేసే
మారాజు తనాన్నంత మొందిస్తుంది.
నీవూ-నేనూ-అతడూ అని విడదీసే
విచ్ఛిన్నకర ధోరణుల నెదుర్కొంటుంది.
అధికార దుర్మదాంధుల కళ్ళు తెరిపించి
గుండెగాలమై గమనం త్వర పెడుతుంది
దోపిడీ - రాపిడీలనంత మొందించి
సామాజిక న్యాయం చేకూరుస్తుంది
వ్యక్తిగా ఏమీ సాధించలేని నీవు
శక్తిగా దేన్నయినా.... ఎంతయినా సాధిస్తావు:
శక్తిగా మారితేనే మనకు
.... భుక్తి.... ముక్తి.... రక్తి!

సీరియల్ - 3

# అభినవ నీతి చంద్రిక

(బ్రెయిన్ వాష్)

— మైనేని వెంకటరత్నం

"ప్రమాదం.... ప్రమాదం!" -చైతన్య సదన్‌కి వచ్చీరాగానే ఓ గావు కేక పెట్టేడు శాస్త్రి.

"ఎక్కడ.... ఎక్కడ" అంటూ లేచారు హాల్లో కూర్చున్న వాళ్ళంతా.

ఆ కేకకు దొడ్లో స్నానం చేస్తున్న విష్ణుశర్మ కూడా తడి తుండు గుడ్డతోనే లోపలికి వచ్చాడు.

"ఏపూరి కొంపయినా అంటుకున్నదేమో"నని వాళ్ళఆతురత.

జేబులో నుంచి ఓ కవరు వాళ్ల మధ్యకు విసిరి "మహా ప్రమాదం!" అన్నాడు మళ్ళీ శాస్త్రి.... ధారావాహికంగా వెలువడు తున్న చెమట తుడుచుకొంటూ.

"వీడికేమైనా పిచ్చి పట్టలేదుగదా!" ఒకళ్ళ మొగాలు ఒకళ్ళు చూసుకొంటూ ఎలా తెలాబోయారు అక్కడున్నవాళ్ళు.

"చూడండి!" అన్నాడు మళ్ళీ హెచ్చరికగా శాస్త్రి.

తీరా చూస్తే.... అది పబ్లిక్ పరీక్షల ఇన్విజిలేషన్‌కు వచ్చిన ఆర్డరు.

"ఇంతేనా?" అని నవ్వుకొంటూ మళ్లీ దొడ్లోకి వెళ్ళి పోయాడు విష్ణుశర్మ స్నానం పూర్తి చేసేందుకు.

'సరిగ్గా చూడండి.... నవ్వులాటగాదు!' సీరియస్‌గా అన్నాడు శాస్త్రి,

'పిల్లికి చెలగాటం ఎలక్క ప్రాణసంకటంగావుంది నాపని!' తనే వ్యాఖ్యానించాడు మళ్ళీ.

ఎవళ్ళూ దొరకనట్టు ఏభైమైళ్ళ దూరంలో వాచర్‌గా వేశారట....

పెళ్ళాం పిల్లల్నిగాలికి విడిచిపెట్టి వెళ్ళాలట!

అదీగాక నెలచివరి రోజులట!

ఖర్చుకు ఓపచ్చనోటన్నా కావాలట!

మండు టెండలో కాలికి బలపం కట్టుకు తిరిగినా నయాపైసా అయినా దొరకలేదట!

'దిక్కుమాలిన పరీక్షలు .... నా ప్రాణానికి వచ్చినయ్య'ని విసుక్కొంటూ క్షోభగాచెప్పేడు తన దీనస్థితి శాస్త్రి.

'పరీక్షలు.... పవిత్రంగా జరగాల్సిన పరీక్షలు!'

—అక్కడున్నవాళ్ళందరిలో ఆలోచనలు పెల్లుబికినయ్.... తమ తమ అనుభవాలు గుర్తుకువచ్చి.

'పిల్లీ-ఎలుకా, పోలీసూ-దొంగా, జడ్జీ-ముద్దాయీ, అరటాకు-ముల్లూ' - ఈ కథలేనా పరీక్షలంటే .... అన్నాడు వ్యాఖ్యాన ప్రాయంగా జాన్.

'దర్జాగా వెళ్ళివచ్చేదానికి ఎందుకు భయం?' అన్నాడు చౌదరి దిలాసా చెప్తూ.

'నువ్వులూ.... సున్నం జాగ్రత్త చేసుకున్నావా స్వామీ!' వ్యంగ్య బాణం విసురుతూ అటపట్టించాడు లోకయ్య.

అంతా పకపక లాడేరు ఆ మాటకు.

మధుర ఫాబ్రిక్స్
టెక్స్ కాం టెక్స్ టైల్స్

ఫోన్ : 77053 పి. పి.

ఆథరైజ్డ్ డీలరు :

# వస్త్ర సుందరి

కాళేశ్వరరావురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-520002

స్కూలు యూనిఫారములు, విద్యార్థులకు, ఇతరులకు కావలసిన
అన్నిరకములు పరసమైన ధరలకు లభించును.

మా టరమ్స్ ప్రకారం ప్రభుత్వ, ఇతర ఉద్యోగులకు
వాయిదా పద్ధతిన చెల్లించు అవకాశం కల్పించుట మా ప్రత్యేకత

---

ఫోన్ : 77053

# శ్రీ లక్ష్మి టెక్స్టైల్సు

బీసెంటు రోడ్, గవర్నర్ పేట, విజయవాడ_520 002

| | |
|---|---|
| రీజినల్ డిస్ట్రిబ్యూటర్స్ : | రీజినల్ ఏజెంట్స్ : |
| **మధుర ఫాబ్రిక్సు** | **టెక్స్ కాంటెక్స్ టైల్స్** |
| (నాణ్యతకు, మన్నికకు ప్రసిద్ధి) | (మహారాష్ట్ర ప్రభుత్వ సంస్థ) |
| కృష్ణ, గుంటూరు, ప్రకాశం, ఖమ్మం జిల్లాలు | కోస్తా ఆంధ్ర జిల్లాలు |

'మీకు నవ్వులాటగానే ఉంటుంది.... తమదాకా వస్తేగాని ఎవరి సంగతేమిటో బయటపడదు!' — ఉడుక్కుపోతూ అన్నాడు శాస్త్రి.

'ఏమిటి కథ!' స్నానం ముగించిన విష్ణుశర్మ....హాల్లోకి వస్తూ అడిగేడు.

'పరీక్షలు....!' అన్నాడు భయంభయంగా శాస్త్రి.

క్రమంగా 'పరీక్షలు' ఆరోజు చర్చా విషయమయ్యాయి.

* * *

"ఓ ప్రక్క పబ్లిక్ పరీక్షలు....అపైన కరెంటు మాయం....ఎలాచదువుతారు పిల్లలు?" - అన్నాడు జాన్.

"సంవత్సరమంతా చేసిన కృషి రెండున్నర గంటల్లోతేల్చి వేసేతంతు!" వ్యాఖ్యానించాడు చౌదరి.

"మానసిక ఆందోళన .... ఒత్తిడి .... ఉక్క.... తాపం.... ఎన్నో....ఎన్నెన్నో చిక్కులతో బాధపడుతూ పరీక్షలు వ్రాయాలి పిల్లలు. సంవత్సరమంతా సబ్జక్టుచెప్పే టీచర్ లేక పోయినా సిలబస్ పూర్తిగాకపోయినా... అనారోగ్యంతో బాధపడుతున్నా పరీక్షవ్రాసి తీరాల్సిందే .... ఏంచేస్తారు పాపం పసివాళ్ళు!" విస్సహాయతతో కూడిన ఆందోళన వెళ్ళబుచ్చాడు ఆచారి.

"మావాణ్ణి నెలరోజుల్నుంచి చూస్తున్నా....ఎంత పేపటికీ కాపీలు తయారు చేసుకోవటంతప్ప పుస్తకం తెరవడే! తస్సాదియ్యా....సూదిమొనంత అక్షరాలు....అంగుళం వెడల్పున బారెడు కాగితంచుట్ట తయారు చేశాడు. ఆ నేర్పు....ఆ శ్రద్ధ చదువుమీద చూపరాఅంటే....అప్పటికి ఊరుకొన్నా మళ్ళీఅదేపని!" సుపుత్రుడి తెలివి బయటపెట్టేడు రెడ్డి.

'ఇదొకటేనా.... పేపర్లు బైటయ్యాయని మావాడు రాత్రంతా స్టేషన్లో పడిగాపులుగాచి వచ్చాడు. అంతా వ్యాపారమైపోయింది. మా పొరిగింటి గుమాస్తా పాతికపెట్టి తెచ్చాడు ఇంగ్లీషు పేపరు. తీరా ఆప్రశ్నలు వస్తాయో రావో!' జరుగుతున్న అవాంఛనీయ పరిస్థితిని వివరించాడు నారాయణ.

'నిన్న మావాడి పుస్తకాలు చూశాను. గైడ్లలోని జవాబుల్ని బ్లేడ్‌తో కట్ చేసి ఉంచాడు. ఆ గైడ్లుకూడా వ్యాపారసాధనాలే!' — విసుక్కున్నాడు స్వామి.

'చదువు ఓవ్యాపారం....పరీక్ష మరోవ్యాపారం....ఉద్యోగం ఇంకో వ్యాపారం.... అసలు బ్రతుకే ఓ వ్యాపారమైపోయింది!' అన్నాడు శాస్త్రి.

'అందుకే సర్టిఫికెట్లు మాకొద్దు.... ఉద్యోగాలు కావాలి!' అంటూ స్నాతకోత్సవాల్లో సర్టిఫికెట్లు పరపరా చింపేశారట అక్కడెక్కడో! — పత్రికల్లో వచ్చిన సంగతి చెప్పేడు చౌదరి....

— వాళ్ళ వ్యాఖ్యానాలన్నీ వింటూ 'నేనో గమ్మత్తు చెప్పనా' అన్నాడు లోకయ్య. ....సస్పెన్స్ సృష్టిస్తూ.

'చెప్పండి!' అన్నాడు విష్ణుశర్మ.

"ఇప్పటి సంగతి కాదిది....సంవత్సరం క్రితం సంగతి".

వార్షిక పరీక్షల బండిల్ విప్పేను ఆరోజు దిద్దుదామని.

ఎఱ్ఱ పెన్సిల్ స్పీడందుకొని ఒక్కసారితటాలున ఆగింది.

"మీ వూళ్ళో పండే పంటలేమిటి?" అదీ ప్రశ్న.

"మూడేళ్ళ నుండి వానలూ వరదలూ వచ్చి అసలు పంటలే లేవు. అన్నీ పాడయి పోయినయ్!"

జవాబు చూసి "ఓరి వెధవా" అనుకుంటూ గుండు సున్నా చుట్టింది ఎఱ్ఱ పెన్సిల్.

"ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వర్ణింపుము" ఓ పేజీ క్వశ్చన్.

"నిరుద్యోగులు, నిరక్షరాస్యులు ఎక్కువయ్యారు. ఆరో తరగతి సీటుకు వందరూపాయల డొనేషన్ కట్టాల్సి వస్తున్నది. ఇంజనీరింగూ.... మెడికల్ కాలేజీల్లో అయితే పదివేల రేటు పెరిగి పోయింది. బీదా బిక్కీ బియ్యం కొనలేక చస్తున్నారు. మూడో క్లాసు చదివే పిల్లల్ని కూడా వేన్‌లో ఎక్కించుకుపోయి బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేశారు....ఇలా ఉంది పేజీ అంతా జవాబు.

"ఓరి రాస్కెల్!" అనుకుంటూ దానికీ సున్నా చుట్టింది ఎర్ర పెన్సిల్.

ఇక బిట్టు ప్రశ్నలు వచ్చినయ్.

"మీ గ్రామ సర్పంచ్ ఎవరు?"

"ఇందిరాగాంధీ!"

"మీ ప్రాంత యం.యల్.ఏ?"

"ఇందిరాగాంధీ!"

"పోనీ మీ ముఖ్యమంత్రి?"

"ఇందిరాగాంధీ!"

—నివ్వెరపోయింది ఆ జవాబులికి ఎఱ్ఱపెన్సిల్. ఎమర్జన్సీ గుర్తుకువచ్చి గడగడా వణికింది.

చూశారా ఫార్స్! —అన్నాడు కధకు ముగింపుగా లోకయ్య. అంతా కాసేపు నవ్వుకొన్నారు జరిగిన పీడకలలు గుర్తుకు తెచ్చుకొంటూ.

'మీరన్నీ నిజమే చెప్పారు

బళ్ళు.... పాఠ్యగ్రంథాలూ.... పరీక్షలూ.... ఓ తంతుగా తయారయినయ్

జీవిత యధార్థాలు బళ్ళలో నేర్పే అవకాశమే లేదు.

పిల్లలు తమకు తెలిసిందీ.... అనుభవించిందీ వ్రాసినా వాటికి గుండుసున్నాలే వస్తున్నయ్.

పరీక్షలు.... ఆ వాతావరణం కల్లోలభరితమై పోతున్నది.

అశాంతి పేరుకుపోతున్నది. ఉత్తిమాటలే తప్ప ఆచరణలో తీవ్ర సంస్కరణలు రావటంలేదు. పరీక్షలంటే జ్ఞానానికి గాక జ్ఞాపకానికి కొలబద్దలుగా ఉన్నయ్

అన్నీ పాలకవర్గ ప్రయోజనాల కుపయోగిస్తున్నాయి. వాళ్ళ దోపిడీ రాపిడీ నిరాఘాటంగా సాగిపోతున్నది. అందుకే ఈ సంక్షోభం.

ఆపరేట్ చేయటమే దానికి మార్గం!

—అంటూ కర్తవ్యబోధ చేసి ఆ రోజుకు సభ చాలించాడు విష్ణుశర్మ.

---

**అభివందనలు** : సామర్లకోట సమితిలో ఇటీవల దౌర్జన్యానికి గురయిన శ్రీమతి సుహాస్యల్లతగారిని యు. టి. యఫ్. కోరికపై సురక్షిత స్థానానికి బదిలీ చేసినందుకు, అట్లే ఏడాదినుండి డెప్యుటేషన్‌లో పనిచేస్తున్న శ్రీ డి. గోపాలకృష్ణమూర్తి నిరాహార దీక్ష నోటీసుఇచ్చి, దానిని ప్రారంభింపకముందే వారి డెప్యుటేషన్‌ను రద్దుచేసినందుకు సమితిశాఖతరపున శ్రీ ఐ.టి.శాస్త్రిగారి అధ్యక్షతన సమావేశమై స్పెషల్ ఆఫీసర్, బి. డి. ఓ. గార్లకు అభివందనలు తెలిపారు.

# ప్రశ్నోత్తరాలు

## శ్రీ పి. డి. విక్టర్,

కార్యదర్శి, యు.టి.యఫ్., కైకలూరు సమితి యూనిట్, కృష్ణాజిల్లా.

ప్రశ్న : మా సమితి మేనేజిమెంటు, సింగిల్ టీచర్ల పాఠశాలలకు, ఉపాధ్యాయులు క్యాజువల్ లీవులు వాడుకొనుటవల్లను, సెమినార్ తరగతులకు హాజరై అన్‌డ్యూటీమీద యుండుటవల్లను, నిర్ణీత పనిదినములలో యేర్పడిన "షార్టేజిని" వేసవి శలవులలో కంపెన్‌సేటు చేయవలసినదిగా ఆదేశించారు. ఇది సమంజసమైన చర్యయేనా ? పరిష్కారమార్గమును చెప్పండి.

జవాబు : సమంజసమైన చర్యగాదు. ఈ సింగిల్ టీచర్ల పాఠశాలల టెంపరరీ క్లోజరు సందర్భములో, పని దినములలో యేర్పడిన షార్టేజిని, యితర శలవులలో కంపెన్‌సేటు చేయాలని ఆదేశించవచ్చునుగాని, ఉపాధ్యాయుల క్యాజువల్ లీవు మరియు అన్‌డ్యూటీ సందర్భములలో, పనిదినములలో యేర్పడిన షార్టేజిని కంపెన్‌సేటు చేయాలని ఆదేశించరాదు. ఇది అన్ కంపెన్‌సేటెడ్ షార్టేజి" అవుతుంది. ఇట్టి షార్టేజిని జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తెచ్చి వారినుండి మేనేజిమెంట్లు కాండొనేషను మంజూరు పొందవలసియుంది. ఈ విషయములో ప్రభుత్వ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు డిప్యూటీ కార్యదర్శిగారి లెటరు నెం. 3793 - హెచ్ 1/65 తే 11-9-1955 లో 'It may further be informed that the days on which the Single teacher's school remain closed on account absence of the teacher shall be treated as temparary closure' అనియును 'The shortage has to be compensated on the other holidays, అనియును us-compensated shortage of any will be condoned by competent Authority' అనియును ఉన్న ఆదేశములను పరిశీలించి అనుగుణ్యముగా మీ సమితి అధికారులను రిప్రజెంటు చేయండి.

## శ్రీ యమ్. రాయన్న,

అధ్యక్షుడు, యు.టి.యఫ్., గుంటూరుజిల్లా యూనిట్.

ప్రశ్న : మా జిల్లాలో పంచాయితీరాజ్ అధికారులు పర్మనెంటు మహిళా ఉపాధ్యాయులకు ప్రసూతి శలవు మంజూరుచేసే టప్పుడు ముందుగా క్రెడిట్‌లోనున్న ఎరండులీవు మంజూరుచేసి, తక్కువైన పీరియడుకు మాత్రమే ప్రసూతి శలవు మంజూరు చేస్తున్నారు. ఈ మంజూరువిధానము క్రమమైనదేనా ? వివరించండి.

జవాబు : కాదు-క్రమమైన మంజూరు విధానముగాదు. ఇది నాన్ పర్మనెంటు మహిళా ఉపాధ్యాయులకు అమలు జరుపవలసిన విధానముతప్ప పర్మనెంటు మహిళా ఉపాధ్యాయులకు అమలుజరుపవలసిన విధానము మాత్రముగాదు. పర్మనెంటు వారికి, మరియు అప్రూవుడు ప్రొబేషనర్లకు క్రెడిట్‌లోనున్న ఎరండు లీవుతో సంబంధము లేకుండగనే పూర్తి ప్రసూతి శలవును అధికారులు మంజూరు చేయవలసియుంది. ఫండమెంటర్ రూల్సు 101 (ఎ) 1వ సహాయక రూలులో "A competent authority may grant maternity leave on average pay to permanent married women government servants for a period which may extend up to two months" అనియున్న భాగమును పరిశీలించండి. అట్లే ఈ రూలు క్రిందనున్న "నోటు 1 లో" "Approved probanationers in superior service, governed by the Andhra pradesh Leave Rules 1933 shall be eligible for maternity leave as for permanent government servants" అనియున్న ఆదేశమునుగూడ పరిశీలించండి.

ప్రశ్న : ప్రసూతిశలవును 90 రోజులకు హెచ్చించినమాట వాస్తవమేనా ?

జవాబు : వాస్తవమే. జి.ఓ. యం.యస్.నెం. 884, పైనాన్సు అండ్ ప్లానింగు (పైనాన్సువింగ్ యఫ్. ఆర్. 1) డిపార్టుమెంటు తే 5-11-1977 లోని 7 (2) పేరాలో "The maternity leave granted to a female Government servant shall be a period of 90 days from the date of its commencement in all cases" అని యున్న ఆదేశమును పరిశీలించండి.

## శ్రీ వాసిరెడ్డి రమేశ్‌బాబు, జన్నారం, ఖమ్మంజిల్లా.

ప్రశ్న : 6 సంవత్సరములు నిండి, 7 వ సంవత్సరము నడుస్తున్న బాలుడు లేక బాలిక, పాఠశాలలో 2వ తరగతి పాసయి, 3 వ తరగతిలోకి వచ్చిన విద్యార్థికన్నా తెలివిగలిగియున్నచో అట్టి విద్యార్థిని నేరుగా 3 వ తరగతిలో చేర్చుకొనవచ్చునా ? లేక 8వ సంవత్సరము వచ్చువరకును, ఆ విద్యార్థి మేధస్సును అణచియుంచవలెనా ?

జవాబు : ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ రూల్సు 46 (యఫ్) లోని ఆదేశముమేరకు 7 సంవత్సరములు నిండిన వారిని మాత్రమే 3వ తరగతిలో చేర్చుకొనవలసి యున్నది. ఈ నిబంధన (జి)లో "No exemption shall be given to any pupil from private study with regard to the age limits prescribed above" అని యున్న ఆదేశముమేరకు తెలివిగలిగినవిద్యార్థినిగూడ వయస్సు రానప్పుడు పాఠశాలలో చేర్చుకొనుటకు అవకాశములేదు.

## శ్రీ కె. వెంకటేశ్వర్లు, కుక్రవీడు, ఖమ్మంజిల్లా

ప్రశ్న : రూల్సులో మార్పువచ్చిన దృష్ట్యా సుపీరియరు సర్వీసు వెకేషన్ డిపార్టుమెంటునకు చెందిన నాన్‌పర్మినెంటు ఉద్యోగి సంవత్సరమునకు డ్యూటీ పీరియడులో 1/11 భాగము మైనస్ 30 దినములు ఎరండులీవు సంపాదించు అర్హత కలిగియున్నారని నేను ఊహించుచున్నాను. నా ఊహ సరైనదేనా ? తెలియజేయండి.

జవాబు : సుపీరియరు సర్వీసులోని నాన్‌పర్మనెంటుఉద్యోగులలో ప్రొబేషనర్లవరకు మాత్రం మీ ఊహ సరైనది. ప్రొబేషనర్లుగాని మిగిలిన నాన్‌పర్మనెంటు ఉద్యోగులు, డ్యూటీలో 1/22భాగము, మైనస్ పదిహేను రోజులు ఎరండులీవు అర్హతకలిగి యున్నారు. ఎ.పి. లీవు రూల్సుతో 20 (1) (ఎ) క్రిందనున్న "A non-permament Government servant if in superior service shall earn leave at the rate of one eleventh of the period spent on duty if he is a probanationer" అని యున్న ఆదేశమును (సి) క్రిందనున్న at the rate of one to twenty second of the period spent on duty in other cases అనియున్న ఆదేశమును ఈ రూల్సు 1వ నోటుక్రింద If a

non-permenent Goverrment servant in seperior service in vacation department his earned leave shall be reduced by fifteen days for each year of duty in which he has availed him self of the vacation" అని యున్న ఆదేశమును పరిశీలించండి.

**శ్రీ కె. దామోదరరెడ్డి,** యాచారం, హైదరాబాద్.

ప్రశ్న : ఒక జిల్లా అధ్యాపకుడు, వేరొకజిల్లాలో పనిచేస్తూ, స్వంత జిల్లాకు బదిలీయైనచో, ఆయన సీనియారిటీని, స్వంత జిల్లాలో చేరిన నాటినుండి పరిగణిస్తారా ? లేక మొదటి తేదీనుండి పరిగణిస్తారా ? దీనికి సంబంధించిన జి.ఓ ఉన్నచో తెలుపండి.


జవాబు : మీరు పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల నుద్దేశించి యీ ప్రశ్న పంపారని విశ్వసిస్తున్నాం. ఆయన ఎడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్సుమీద బదిలీయైనచో జి. ఓ. యం.యస్. నెం. 383 పంచాయితీరాజ్ (సమితి 1) డిపార్టుమెంటు తే. 16_10_1973లోని నోటు (IV) క్రిందనున్న ఆదేశముమేరకు సీనియారిటీ పరిగణనకు సర్వీసును మొదటినుండి లెక్కిస్తారు. అట్లుగాకుండా తన కోరికమీద దిబలీయైనచో యీ నోటు (V) క్రిందనున్న అదేశము మేరకు తన స్వంత జిల్లాలో చేరిననాటినుండి సీనియారిటీని పరిగణిస్తారు. యీ నోటు (IV) క్రింద "The seniority a person who is transferable on administrative grounds only from one Panchayat Samithi ot Zilla Pirishd to another Panchayat Samithi or Zilla Parishad outside the district shall be fixed in the letter Panchayat Samithi cr Zilla Parishad with reference to the date of his first oppointment in the former Panceayat Samithi or Zilla Parishad" అని యున్న ఆదేశమును యీ నోటు (V) క్రింద "The seniorty of a person who is trensferered at his own request from one Panchayat Samithi or Zilla Parsshad to another Panchayathi Samithi or Zilla Parshad out side the district shall be fixed inthe latter Panchayat Samithi or Zilla Parishad with reference to the date of hes first - oppointment in that Poncayat Samithi or Zilla Parishad" అనియున్న ఆదేశమును యీ సందర్భములో పరిశీలించండి.

**శ్రీ కె. దొడ్డప్ప,** మహబూబ్‌నగర్, మహబూబునగర్ జిల్లా.

ప్రశ్న : నేను తే 7_9_1971న ఒక ఎయిడెడ్‌స్కూలులో టీచరుగా చేరి 4 సం॥లు పనిచేశాను. 1975_76లో సీనియరు హిందీ పండిట్ ట్రైనింగునకు వెళ్ళాము. నా ప్లేసులో వేరొక టీచరును నియమించినారు. నేను ట్రైనింగు పూర్తిచేసుకొని మేనేజిమెంటును జాయినింగు పర్మిషను అడుగగా నిరాకరించారు. ఈ అన్యాయాన్ని పై అధికార్లకు తెలుపుకొన్నాను. ఇంతవరకును నాకు మోక్షము లేదు. దానికి పరిష్కారమేమిటో తెలుపగలరు.

జవాబు : సీనియరు హిందీ పండిట్ ట్రయినింగ్‌కు మీరు శలవుపెట్టి వెళ్ళియున్నారని అభిప్రాయపడుతున్నాము. ట్రయినింగ్ అనంతరము మిమ్ములను సర్వీసులో జాయిను చేసుకొనవలసిన బాధ్యతగల మీ పాఠశాల మేనేజిమెంటు ఏకారణముతో జాయినింగు పర్మిషను ఉత్తరువును యిచ్చుటకు నిరాకరించినది మీ ప్రశ్నలో మీరు తెలుపలేదు. వివరముగా రాష్ట్ర యు. టి. యఫ్. ఆఫీసు, విజయవాడకు తెలిపిన పరిష్కారమార్గమును వెదుకగలము.

★



## డి.ఎ. పెంపుదల వివరాలు

| మూలవేతనం | 1_4_78కిముందు లభిస్తున్న కరువుభత్యం | 1_4_78 నుంచి లభించే కరువు భత్యం |
|---|---|---|
| రు. 300లోపు | 53.5 శాతం | 57 శాతం |
| | గరిష్ఠ మొత్తం రు. 158 | గరిష్ఠమొత్తం రు. 168 |
| రు. 300_ | 39.5 శాతం | 42 శాతం |
| రు. 1600 | కనిష్ఠ మొత్తం రు. 158 | కనిష్ఠమొత్తం రు. 168 |
| | గరిష్ఠ మొత్తం రు. 343 | గరిష్ఠమొత్తం రు. 363 |
| రు. 1600_ | రు. 343 | 42 శాతం |
| రు. 2250 | | కనిష్ఠ మొత్తం రు.168 |
| | | గరిష్ఠ మొత్తం రు.363 |

మొత్తం వేతనం రు. 2400కు మించరాదు.

అన్ని తరగతుల ఉద్యోగులకు, స్థానిక సంస్థల సిబ్బందికి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి 1_4_78 నుండి సవరించిన ఈ డి. ఎ. రేట్లు వర్తిస్తాయి.

అయితే కేంద్ర ప్రభుత్వోద్యోగులకు హెచ్చించినట్లు 78 జనవరి నుండి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా దీన్ని హెచ్చింప జేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

## గ్రామీణ ప్రాంతాలలో విద్యకు నెలకు తలగు పావలా వ్యయం

గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి, ఒక్కొక్క విద్యార్థికి నెలకు పావలా ఖర్చవుతున్నదని, అదే పట్టణ ప్రాంతంలో అయితే రు. 1_36 పైసలు అవుతున్నదని కేంద్ర విద్యా మంత్రి మే 8 న లోక్‌సభలో తెలియజేశారు.

---

**వార్షికోత్సవం :** గుంటూరుజిల్లా చిన లింగాయపాలెం జడ్. పి. హైస్కూలు వార్షికోత్సవం 29_3_78 న శ్రీ బి. సీతా రామస్వామి ( సూపరెండెంట్ ఇంజనీరు, పంచాయత్ రాజ్, గుంటూరు) గారి అధ్వర్యాన జరిగింది. గ్రామ సర్పంచ్ శ్రీ కె. వెంకట శివయ్యగారు పతాకావిష్కరణ గావించారు. శ్రీ బి. నారాయణ (హెడ్మాష్టరు) పాఠశాలా నివేదిక సమర్పించారు. శ్రీ కె. జగపతిరావు, శ్రీ టి. అంజిరెడ్డిగార్లు విద్యా సమస్యలపై మాట్లాడారు. అయా సబ్జక్టులలో ప్రత్యేక నైపుణ్యము చూపిన విద్యార్థులకు పదిమందికి బంగారు పతకములు, ఇతర బహుమతులు ఈయబడినవి. ఆటల పోటీలలోను, సారస్వత పోటీలలోను గెలుపొందిన వారికి శ్రీ పి.వి. కుటుంబరావు (బి.యి.) గారిచే బహుమతి ప్రధానము చేయబడినది. విద్యార్థులచే వైజ్ఞానిక కార్యక్రమము సాగింపబడినది.

# ఎప్పుడైనా, ఎక్కడైనా విన్నారా!

## ఒక్క కాలేజీ నుండి 895 మంది డాక్టర్లా!!

1970—44, 1971—46, 1972—115, 1973—135,
1974—126, 1975—133, 1976—135, 1977—161.

---

**ఒక్క 1977 లో సీట్లు పొందిన 161 మంది నంబర్లు చూడండి :**

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 10004 | 10005 | 10022 | 10072 | 10127 | 10154 | 10184 | 10188 | 10189 | 10207 | 10221 | 10237 | 10290 | 10359 |
| 10379 | 10561 | 10562 | 10682 | 10584 | 10688 | 10695 | 10811 | 11133 | 11267 | 12026 | 12027 | 12047 | 12072 |
| 12116 | 12318 | 12409 | 12428 | 12443 | 12446 | 12683 | 12834 | 12913 | 12985 | 14023 | 14054 | 15378 | 15568 |
| 15586 | 15589 | 16254 | 16525 | 16557 | 16666 | 16804 | 19066 | 19299 | 19807 | 21280 | 21364 | 21369 | 21444 |
| 21604 | 21660 | 21665 | 21688 | 21696 | 24034 | 23040 | 23067 | 23113 | 23129 | 23167 | 23186 | 23224 | 23241 |
| 23265 | 23266 | 23267 | 23387 | 23316 | 23319 | 23328 | 23415 | 23434 | 23443 | 23460 | 23484 | 23654 | 23833 |
| 23847 | 23867 | 23874 | 23922 | 23992 | 26004 | 26008 | 26036 | 26086 | 26093 | 26106 | 26134 | 26139 | 26162 |
| 26184 | 26202 | 26210 | 26218 | 26229 | 26240 | 26272 | 26323 | 26327 | 26329 | 26331 | 26345 | 26359 | 26363 |
| 26379 | 26414 | 26473 | 26509 | 26522 | 26526 | 26578 | 26581 | 26587 | 26602 | 26609 | 26642 | 26681 | 26763 |
| 26770 | 26793 | 26815 | 26871 | 26876 | 26947 | 26965 | 27067 | 27103 | 27186 | 27187 | 27194 | 27241 | 27250 |
| 27280 | 27327 | 27368 | 27411 | 27413 | 27418 | 27609 | 27624 | 27665 | 27670 | 27800 | 28019 | 28060 | 28093 |
| 28212 | 28352 | 30127 | 30140 | 30163 | 30406 | 30558 | | | | | | | |

---

మెడికల్, ఇంజనీరింగ్ నాగార్జున జూనియర్ కాలేజీ ఎంట్రన్సు పరీక్షలకు అడ్మిషన్సు

## ఏప్రిల్ 30 నుండి

**బాలికలకు మాత్రమే హాస్టలు వసతి గలదు**

వివరాలకు :

# రవి కళాశాల

బ్రాడీపేట :: గుంటూరు


**సి.వి.యస్. ధన్, M.A.,**
డైరెక్టర్

**పి. ఝాన్సిలక్ష్మి, M.A.M.Ed.,**
ప్రిన్సిపాల్

ఫోన్సు : 20917, 21545, 21192, 24465, 24663.

---

మెడికల్ ఎంట్రన్స్ క్లాసులు 3-5-78 నుండి ఇంజనీరింగ్, సైన్స్ టాలెంట్ మరియు నాగార్జున జూనియర్ కాలేజి ఎంట్రన్స్ క్లాసులు 7-5-78 నుండి ప్రారంభింపబడును.



# నియమ నిబంధనలు

## సీనియారిటీ

— శ్రీ బి. నరసింహారావు.

ఉద్యోగంలో ఉద్యోగియొక్క స్థానాన్ని 'సీనియారిటీ'అంటాము. ఉదాహరణకు ఒక ప్రైవేటు పాఠశాలలో ఆర్గురు బి. ఇడి. టీచర్లు ఉన్నారనుకొందాం. అంటే అక్కడ బి.ఇడి. గ్రేడ్‌లో ఆరు స్థానాలున్నాయి. వాటిలో పనిచేసే ఆర్గురు టీచర్లు ఎవరు 'ఏ స్థానంలో ఉన్నారు?' అని నిర్ణయించటమే వారి 'సీనియారిటీ'.

అది పోస్టువారీగా, మేనేజిమెంటు వారీగా నిర్ణయింపబడుతుంది. ఒక ప్రైవేటు విద్యా సంస్థ అనేక పాఠశాలల్ని నిర్వహిస్తున్నప్పుడు ఆ పాఠశాల లన్నిట్లో పనిచేసే అన్ని పోస్టుల ఉపాధ్యాయుల సీనియారిటీ నిర్ణయించబడాలి. జిల్లా పరిషత్‌లు, ప్రభుత్వ యాజమాన్యం మొదలైన విస్తృత సంఖ్యలో ఉద్యోగులుంటే వాటిలో విస్తృత ప్రాతిపదికపై సీనియారిటీ తయారుచేయబడాల్సి ఉంటుంది.

సీనియారిటీ ఉద్యోగి జీవితంలో చాల ముఖ్యమయింది. ప్రమోషన్‌లు, సెలక్షన్ గ్రేడ్‌లు మొదలైనవి దానినిబట్టే ఉద్యోగులకు ఇవ్వబడతాయి. సీనియారిటీకి సంబంధించిన వివరాలు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్సు 33 లో పొందుపరచబడ్డాయి.

**సీనియారిటీ నిర్ణయం :** ఒక ఉద్యోగి సీనియారిటీ అతని ఫస్ట్ అప్పాయింట్‌మెంట్ నుండి లెక్కింపబడుతుంది. అయితే ఉద్యోగంలో చేరిన కొంతకాలం తర్వాత అతని ప్రొబేషన్ ప్రారంభమైనట్లయితే అది ప్రారంభమైనప్పటి నుండి అతని సీనియారిటీ లెక్కింపబడుతుంది.

ఒక ఉద్యోగి ఒకే స్కేలు కల్గివున్న ఇంకో పోస్టులోనికి మారినప్పుడు, అతను కొత్త పోస్టులో చేరినప్పటి నుండిగాక ఆ స్కేలులో చేరినప్పటినుండి అతని సీనియారిటీ లెక్కింపబడుతుంది.

**సీనియారిటీ తగ్గింపు :** సీనియారిటీ లిస్టులో ఒక ఉద్యోగి స్థానం ( ర్యాంక్ ) నిర్ణయింపబడిన తర్వాత దానిని మార్పు చేసే వీలులేదు. ఉద్యోగి చేసిన నేరానికి శిక్షగా మాత్రమే అతనిని క్రింది స్థానము (లోయర్ ర్యాంక్) నకు తగ్గించే అవకాశం ఉన్నది.

**ఉద్యోగ ప్రవేశము–సీనియారిటీ:** నియామకాలు విడివిడిగా జరిగినప్పుడు ఉద్యోగుల సీనియారిటీ వారు ఉద్యోగంలో జేరినప్పటి నుండి లెక్కింపబడుతుంది. అనేక సంస్థలను నడిపే యాజమాన్యాలు, జిల్లా పరిషత్తులు, ప్రభుత్వ శాఖలు 'పెద్దసంఖ్యలో' ఉద్యోగుల ఎంపిక (సెలక్షన్) చేస్తుంటాయి. అలాంటి సందర్భాలలో ఉద్యోగుల ఎంపిక(సెలక్షన్) సమయంలోనే వారి స్థానం (ర్యాంక్) నిర్ణయింపబడాలి. దానిని బట్టి వారి సీనియారిటీ లెక్కింపబడాలి. అంతేగాని వారు ఉద్యోగంలో చేరిన తేదీని బట్టి వారి సీనియారిటీ లెక్కింపబడరాదు. ఉద్యోగంలో చేరిన తేదీని బట్టి ఉద్యోగులకు ఆర్థికలాభం (జీతం) వస్తుంది తప్ప వారి సీనియారిటీలో మార్పురాదు. ఉదాహరణకు ఎంపికసంఘం (సెలక్షన్ కమిటీ) చే మొదటి స్థానం (ఫస్ట్‌ర్యాంక్) ఈయబడ్డ వ్యక్తి అనివార్య (జబ్బుపడడం, పోస్టల్‌శాఖ పొరపాట్లవల్ల ఆలస్యంగా ఉత్తరువు చేరడం మొ॥) కారణాలవల్ల అభ్యర్థులందరికన్న ఆలస్యంగా ఉద్యోగంలో ప్రవేశించాడనుకుందాం. దానివల్ల అతను జీతం కోల్పోతాడే తప్ప సీనియారిటీలో అతని స్థానానికి భంగం కలగదు.

**క్రిందిస్థాయికి తగ్గింపు – సీనియారిటీ :** ఒక ఉద్యోగి శిక్షగా క్రింది గ్రేడుకు (ఉదా॥ రు 320–580నుండి రు.250–400కు) తగ్గించబడ్డాడు. అప్పుడు అతని సీనియారిటీ ఎలాలెక్కింపబడాలి ?

ఈ తగ్గింపు ఉద్యోగి అసలు గ్రేడ్‌లోని భవిష్యత్ ఇంక్రిమెంట్లును మార్పు కల్గించనప్పుడు ఉద్యోగి సీనియారిటీలో మార్పుండదు. అంటే క్రింది గ్రేడ్‌కు పోకముందు ఉద్యోగి తన గ్రేడ్‌లో సీనియారిటీలో ఏ స్థానంలో వుంటాడో తిరిగి తన గ్రేడ్‌కు వచ్చిన తర్వాతకూడా అతను అదేస్థానంలో వుంటాడు.


ఈ తగ్గింపు ఉద్యోగి అసలు గ్రేడ్‌లోని భవిష్యత్ ఇంక్రిమెంట్లకు మార్పు కల్గించినప్పుడు మాత్రం ఉద్యోగి సీనియారిటీ మారుతుంది. అతను క్రింది గ్రేడులోవున్నకాలం అతని సీనియారిటీ నుండి మినహాయించబడుతుంది.

ఐతే శిక్షణాధికారి (పనిషింగ్ అథారిటీ) తన ఉత్తరువు (ఆర్డర్)లో ఉద్యోగి సీనియారిటీని గూర్చి వివరిస్తూ ఆదేశాలియ్యవచ్చు. అలాంటి సందర్భంలో అందులో వివరించినట్లు ఉద్యోగి సీనియారిటీ నిర్ణయింపబడుతుంది.

**రిట్రెంచ్‌మెంట్ – సీనియారిటీ :** పొదుపు (ఎకానమీ) చర్యనుగాని, పోస్టులు తగ్గింపబడడంవల్లకాని, ఇతర కారణాలవల్లకాని ఒక్కొక్కప్పుడు ఉద్యోగులుతీసివేయ(రిట్రెంచ్ చేయ) బడవచ్చు. అలాంటివారు తిరిగి ఉద్యోగంలోనికి తీసికోబడినప్పుడు వారిసీనియారిటీ ఎలా నిర్ణయింపబడాలి ? వారిని ఏదైన ఎంపిక సంఘం (సెలక్షన్ కమిటీ)ద్వారా తిరిగి ఉద్యోగంలోనికి తీసికున్నప్పుడు ఆ సంఘం వారికిచ్చిన స్థానం (ర్యాంక్) బట్టి వారి సీనియారిటీ లెక్కింపబడుతుంది. ఇతర విధాలుగా వారిని ఉద్యోగంలోనికి తిరిగి తీసుకున్నప్పుడు ఉద్యోగంనుండి తీసివేయబడకముందు తమ గ్రేడ్‌లో లేక అంతకు పైగ్రేడ్‌లో వారు ఉద్యోగం చేసిన కాలాన్నిబట్టి వారి సీనియారిటీ లెక్కింపబడుతుంది.

## ఐక్య ఉపాధ్యాయ ప్రకటన రేట్లు

| | |
|---|---|
| 4 వ కవరు పేజీ | రు. 300–00 |
| 2, 3 కవరు పేజీలు (ఒక్కొక్కటి) | రు. 250–00 |
| లోపలి పూర్తి పేజీ | రు. 200–00 |
| లోపలి (అర) ½ పేజీ | రు. 100–00 |
| లోపలి (పావు) ¼ పేజీ | రు. 50–00 |




111. శ్రీ వెలిది వెంకటేశ్వర్లు, పాశర్లపూడి బాడవ, తూ.గో.జిల్లా.
210. శ్రీ సిహెచ్. డి.వి.యస్. శర్మ, యన్.ఆర్.పి. అగ్రహారం, ప. గో. జిల్లా
211. శ్రీ కె. అప్పలస్వామి, కొమరగిరిపట్నం, తూ.గో.జిల్లా.
214. శ్రీ కె. అనంతరామయ్య, సీతారామపురం, ప.గో.జిల్లా.
215. శ్రీ పి. శ్రీరంగ సత్యనారాయణ, మొగల్తూరు, ప.గో.జిల్లా.
216. శ్రీ పి. కృష్ణమూర్తి, మొగల్తూరు, ప.గో.జిల్లా.
217. శ్రీమతి వి. సరోజిని, చిలువూరు, గుంటూరుజిల్లా.
218. శ్రీమతి వి.వి.యల్. నరసమ్మ, సిద్ధాంతం, ప.గో జిల్లా.
219. శ్రీ వై. మోహనరావు, రాయకుదురు, పశ్చిమగోదావరి జిల్లా.
220. శ్రీమతి జి. యం. సరోజినీబాయి, బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా.
221. శ్రీ వివేకానంద స్వామి, రాజోలు, తూర్పు గోదావరి జిల్లా.
223. శ్రీ జి. లోహిదాసు, పెదమట్టపల్లి, ఖమ్మంజిల్లా.
225. శ్రీ ఎం. సత్యనారాయణరెడ్డి, కాకరవాయి, ఖమ్మం జిల్లా.
227. శ్రీ సి. హెచ్. వి. రామరాజు, మంఛిలి, ప.గో. జిల్లా.
230. శ్రీ వి. హనుమయ్య,పాపాయగూడెం, ఖమ్మం జిల్లా.
231. శ్రీ పి.ప్రసన్న కుమార్, బట్టెలంక, తూర్పు గోదావరి జిల్లా.

### ధన్యవాదాలు

తుఫాను, ఉప్పెన ప్రమాదంలో నష్టపడిన ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకొనే నిమిత్తం పశ్చిమ బెంగాల్ బాగతి యస్. జి. బి. కాలేజి ఉపాధ్యాయ బృందం రు. 501 విరాళం పంపింది. వారికి ధన్యవాదాలు !

## ధర్నాకు రాజుపాలెం సమితి టీచర్ల నిర్ణయం

23-4-78న సత్తెనపల్లిలో శ్రీ వి. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన నూతన కౌన్సిల్ సమావేశంలో సమితిలోని పెండింగ్ సమస్యల పరిష్కారానికై ధర్నా చేయాలని తీర్మానింపబడింది. పైసమస్యలు 15-5-78 లోగా పరిష్కరింపబడనిచో 25-5-78 న సమితి ఆఫీసు ఎదుట ధర్నా చేయుటకు నిర్ణయింపబడింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కోటేశ్వరరావు సమర్పించిన నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. పిదప అధ్యక్షులుగా శ్రీ వి. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. పకీరయ్య, శ్రీ యం. గురవారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి. కోటేశ్వరరావు, కార్యదర్శులుగా శ్రీ పి. వెంకటేశ్వరరావు, శ్రీ జి. మోజెస్ మరి 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

సభలో దాదాపు 100 మంది టీచర్లు పాల్గొన్నారు.



229. శ్రీ షేక్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి, సమితి యు.టి.యఫ్. యూనిట్, పరుచూరు, ప్రకాశంజిల్లా.

## విస్సాకోడేరు సమితిలో సెంటర్ కార్యదర్శిగా యు.టి.యఫ్. కార్యకర్త ఎన్నిక

గొల్లవానితిప్ప టి. వి. సెంటర్ కార్యదర్శిగా యు.టి.యఫ్. అభ్యర్థి శ్రీ పి. ఐ. జె. పీటర్‌సన్ ఎ.పి.టి.ఎఫ్. అభ్యర్థిపై ముఖాముఖీ పోటీలో గెలుపొందడం జరిగింది.

శ్రద్ధాంజలి : విస్సాకోడేరు సమితికి చెందిన నవుడూరు పాఠశాల టీచర్ శ్రీ కె. యస్. ఆర్. ఆంజనేయులు అకస్మాత్ మరణానికి గురయినందున వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ సమితిశాఖ తన గాఢ సంతాపాన్ని తెల్పుతున్నది. ఆయన యు. టి. యఫ్. సభ్యుడు. అభ్యుదయభావాలు గల ఆదర్శ ఉపాధ్యాయుడు.

వీరవాసరం సెంటర్ : 1-4-78 న సెంటర్ శాఖ స్థానిక జడ్.పి. హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ కె. రామకృష్ణగారి అధ్యక్షతన సమావేశమై పదవీ విరమణ చేసిన డిప్యూటీ ఇనస్పెక్టర్ శ్రీ యన్. సేతు మాధవరావుగార్కి, విస్సాకోడేరు సమితిలో ఉపాధ్యాయ ప్రతినిధులుగా గణనీయ సేవజేస్తున్న సమితిశాఖ అధ్యక్ష, కార్యదర్శులైన శ్రీ కె. సూర్యనారాయణరాజు, శ్రీ డి.యస్.పీటర్ పాల్ గార్లకు సన్మానం చేసింది.


**NARAYANA TAILORS**

3rd Line, Brodipet,

GUNTUR - 522002.

Prop : T. NARAYANA RAO



# చెన్నుపాటి భవననిధి

ప్రధాన సవరణ : గతనెలలో ముమ్మిడివరం సమితి శాఖ జమ రు. 500/-లు అని వుండాలి పొరపాటున రు. 400/-లు అని పడింది. —సం॥

గతనెల రు. 30,498-25

## గుంటూరు జిల్లా

శ్రీ కె. మధుసూదనరావు, ప్రిన్సిపాల్ 116-00
శ్రీరామా గురుకులం, చిలుమూరు
శ్రీ పంగా వెంకటేశ్వరరావు, పొనుగుపాడు
రాజుపాలెం సమితి 25-00
శ్రీ యి. అప్పారావు, ప్రధాన కార్యదర్శి
(ఈమని సమితి శాఖ) ద్వారా 150-00

### వివరాలు

శ్రీ కె. షడ్రక్, పి.యస్.యు.యస్, తుమ్మపూడి 10-00


## ఏది నమ్మాలి? ఎవరిని నమ్మాలి?

రాష్ట్రంలోవున్న 900 మెడికల్ సీట్లలో ఎక్కువ సంఖ్య మాకే వచ్చాయి అంటే ఎందుకు నమ్మాలి? అందుకే అసలు నిజం తెలుసుకోవాలి. చదివి సీట్లురాని విద్యార్థుల్ని అడగాలి. సెక్షన్‌లో ఎందరుంటారు, శిక్షణ ఎలావుంటుంది, శ్రద్ధ ఎలాచూపుతారు.

1970 సం. నుండి ఏటేట 30% పైగా డాక్టరు కోర్సుకు ఎన్నిక అవుతున్నారు.

## మెడికల్, ఇంజనీరింగ్

నాగార్జున జూనియర్ కాలేజీ ఎంట్రెన్సు
సైన్సు ట్యాలెంటు పరీక్షలకు శిక్షణ
అడ్మిషన్లు ఏప్రిల్ 30 నుండి. హాస్టల్సు గలవు.

## శాంతా కాలేజి, బ్రాడీపేట, గుంటూరు-2

ఫోన్సు: 21522,23699. ప్రిన్సిపాల్: పి.శ్రీమన్నారాయణ
నర్సరీ నుండి 10వ తరగతివరకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో హాస్టలు వసతులతో ప్రత్యేక శిక్షణ.

## శాంతా కాన్వెంటు - చీరాల

ఫోను : 543. పి. శాంతాకుమారి, డైరెక్టరు


శ్రీమతి యం. శివలీల ,, రేవేంద్రపాడు 10-00
,, సి.హెచ్. బేబీసరోజిని ,, ,, 10-00
,, బి. చంద్రకుమారి ,, ,, 10-00
,, యం. పార్వతి ,, ,, 10-00
,, కె. సరోజిని ,, ,, 10-00
,, యి. ఝాన్సి ,, ,, 25-00
శ్రీ డి. కోటేశ్వరరావు ,, ,, 10-00
శ్రీ డి. యం. శౌరయ్య ,, ,, 15-00
శ్రీ యస్.కె. ఫకీర్ అహమ్మద్, ఉర్దూస్కూలు ,, 10-00
శ్రీమతియి.రాజరత్నమ్మ, కె.వి.ఎస్.యు.పి.ఎస్. చిలువూరు 10-00
శ్రీ యస్. సాంబశివరావు పేరకలపూడి 10-00
శ్రీ యన్. చంద్రశేఖరరావు చినపాలెం 10-00

## కృష్ణాజిల్లా

శ్రీ యన్. రామకోటేశ్వరరావు (అధ్యక్షుడు, జిల్లాశాఖ)
గారి ద్వారా రు. 110-00
శ్రీ కె. మోసెస్. పి.యస్.యు.పి.యస్., వణుకూరు 10-00
శ్రీ సిహెచ్. కోటేశ్వరరావు, పునాదిపాడు 10-00
శ్రీ డి. మోహన్‌దాస్, పునాదిపాడు 10-00
స్టాఫ్ మెంబర్సు, పి.యస్.యి.యస్., ఈడ్పుగల్లు 10-00
శ్రీమతి సిహెచ్. తారాబాయి ,, వణుకూరు 10-00
శ్రీ యం. భాస్కరరావు, జడ్.పి.హైస్కూలు, ఈడ్పుగల్లు 40-00
శ్రీ వి. నారాయణరావు, ,, పునాదిపాడు 20-00
శ్రీ పి. సోమయ్య (ఉపాధ్యక్షుడు, జిల్లాశాఖ) గారిద్వారా 55-00
శ్రీ కె. కుటుంబరావు, జడ్.పి.హెచ్.యస్., మంగళాపురం 25-00
శ్రీ యన్. వి. గోపాలరావు ,, ,, 10-00
శ్రీ డి. జగన్మోహనరావు ,, ,, 10-00
శ్రీ యం. వెంకటేశ్వరరావు 10-00
శ్రీ జి. రామయ్య, ఎకౌంటెంట్, పాపులర్ షూ కంపెనీ,
విజయవాడ 10-00

## పశ్చిమ గోదావరి జిల్లా

(శ్రీ వి. వెంకట్రావు, (పెనుగొండసమితి)గారి ద్వారా రు. 68-00)
మార్టేరు సెంటర్ 58-00
శ్రీ జె. ఎ. వి. ఎస్. ఎం. ఎస్. ప్రకాశరావు 10-00
(శ్రీ కె. సూర్యనారాయణరాజుగారి ద్వారా ఆకివీడుసమితి 425-00)
శ్రీ జె. వి. ఆర్. కె. శర్మ, పి. ఎస్. యు. పి. ఎస్.
ఉండి సెంటర్ 20-00
శ్రీమతి కె. పద్మావతి ,, 10-00
,, కె. సత్యవతి ,, 10-00
,, కె. ఆనంద కుమారి ,, 10-00
,, పి. మరియమ్మ ,, 10-00
,, జె. సుశీల ,, 10-00
,, జె. నాగరత్నం ,, 10-00
,, ఎం. సువర్ణ కమల ,, 10-00
,, కె. ఆర్. లక్ష్మి ,, 10-00
,, సి.హెచ్. రత్నం ,, 10-00
,, టి. విజయలక్ష్మి ,, 10-00
,, బి. అచ్యుతమ్మ ,, 10-00

# మేధావికి శిక్షణ - వజ్రానికి సాన

మెడికల్, ఇంజనీరింగ్, సైన్సు టాలెంట్

ఎంట్రన్సు పరీక్షలకు ఆధునిక పద్ధతులలో అత్యుత్తమ శిక్షణ

# పూర్ణా ట్యుటోరియల్ కాలేజి

లక్ష్మీపురం :: గుంటూరు - 2

ఫోన్సు : 21223, 24‹77

బాలురకు, బాలికలకు హాస్టలు వసతికి ముందుగా తెలియజేయండి

## క్లాసులు మే 2 నుండి

డైరెక్టరు :
జి. సుజాత,
M.A., B.Ed.

ప్రిన్సిపాల్ :
జి. పూర్ణచంద్రరావు,
M.A., L.L.B., B.Ed.

శ్రీ యస్. సోమేశ్వరరావు ,, 10-00
శ్రీ యల్. కోటేశ్వరశర్మ ,, 10-00
శ్రీ పి. సత్యనారాయణరాజు ,, 10-00
శ్రీమతి యన్. చినమార్తమ్మ ,, 5-00
శ్రీ సిహెచ్. రామలింగేశ్వరరావు ,, 5-00
శ్రీ జి. కృష్ణంరాజు(సెంటర్ శక్రటరీ) ,, 10-00
శ్రీ యం. సత్యనారాయణ, పెదపేట ఆఫ్ ఉండి 20-00
శ్రీమతి యం. సరోజనమ్మ ,, 15-00
శ్రీ కె. యస్. ప్రకాశరావు, నిమ్మనపేట ఆఫ్ ఉండి 15-00
శ్రీ టి. వి. రంగరామయ్య, కాపులపేట ఆఫ్ ఉండి 10-00
శ్రీమతి ఎ. వీణాదేవి, ఉండి అగ్రహారం 10-00
,, యం. జయమణెమ్మ ,, 5-00
శ్రీ సిహెచ్. అచ్చన్న ,, 20-00
శ్రీ యన్. మాణిక్యాలరావు, ఉండి మెయిన్ స్కూలు 10-00
శ్రీ కె. అప్పారావు ,, 10-00
శ్రీమతి వి. కుసుమ ,, 10-00
శ్రీ ఎ. సుబ్బయ్యశాస్త్రి ,, 10-00
శ్రీ పి. బాపిరాజు యస్.జె.యం. ఉండి 15-00
శ్రీ సి. హెచ్. రాధాకృష్ణమూర్తి ,, ,, 10-00
శ్రీమతి కె.యల్. ఫ్లారెక్స్ ,, ,, 1 -00
శ్రీమతి దీనమ్మ ,, ,, 10-00
శ్రీమతి సావిత్రి ,, ,, 10-00
శ్రీమతి సి.హెచ్. సువార్త గోరింతోట ఆఫ్ ఉండి 10-00
శ్రీ యం. అర్జునుడు ,, 10-00
శ్రీమతి యస్.వి.ఎ. సత్యవతి ఉండితోట 10-00
శ్రీమతి కె. రూతమ్మ ,, 10-00
శ్రీ శీర్ల నరసింహమూర్తి బయ్యనపాలెం 10-00
శ్రీ కె. వి. రాఘవులు బావాయిపాలెం 5-00

### ఆకివీడు సెంటర్

శ్రీ యస్. సూర్యనారాయణ, పి.యస్.యి.యస్.
పెదఉప్పరగూడెం 58-00
శ్రీ మీర్జా హిమాయత్ ,, అజ్జమూరుగరువు 10-00
శ్రీ పి. వెంకట్రాజు, పి.యస్.యు.పి.యస్. ఆకివీడు 10-00
శ్రీ యం. రత్నకరుణమ్మ, సి.బి.యం.యి.యస్, కొత్తచెరువు 5-00
శ్రీ యస్. ఆశీర్వాదం, పి.యస్.యి.యస్., శివాలయం 25-00
శ్రీమతి యస్. వజ్రమ్మ ,, మాదివాడ 10-00
శ్రీమతి బి. పారిజాతం, సి.బి.యం. స్కూలు 5-00
శ్రీ యస్. డేవిడ్ ,, కోళ్ళపర్రు 5-00
శ్రీ యస్. భీమరాజు, యు. పి. స్కూలు, అయిభీమవరం 25-00
శ్రీ పి. వెంకట్రాజు, పి.యస్.యి.యస్., చినఉప్పరగూడెం 5-00

### నెల్లూరు జిల్లా

శ్రీ పి. పి. శర్మగారి ద్వారా జడ్. పి. హైస్కూలు,
గండవరం ఉపాధ్యాయులు 100-00
శ్రీ సి. జగదీష్, పి. ఎస్. ఎస్, గండవరం 5-00
శ్రీ టి. వి.సుబ్బయ్య, జడ్.పి.హెచ్.ఎస్. ,, 5-00
శ్రీ సి. సీతారామయ్య ,, ,, 10-00

శ్రీ కె. జనార్ధనరెడ్డి ,, ,, 5-00
శ్రీ టి. ఇమాన్యుయల్ ,, ,, 10-00
శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి ,, ,, 5-00
శ్రీ కె. ఆశీర్వాదం ,, ,, 10-00
శ్రీ ఎం. చంద్రశేఖరరావు ,, ,, 5-00
శ్రీ సి. బ్రహ్మచారి ,, ,, 5-00
శ్రీ కె. సుబ్రహ్మణం ,, ,, 5-00
శ్రీ పి. సుందరరామమూర్తి ,, ,, 5-00
కుమారి ఆర్. భానుమతి ,, ,, 5-00
శ్రీ పి. పి. శర్మ ,, ,, 5-00
శ్రీ వి. వెంకట సుబ్బయ్య ,, ,, 5-00
శ్రీ ఎ. పరబ్రహ్మచారి ,, ,, 10-00
శ్రీ సి. వెంకురెడ్డి, పి.ఎస్.ఎస్. ,, 5-00

### వరంగల్ జిల్లా

శ్రీ జి. మల్లయ్య, ప్రధాన కార్యదర్శి, వరంగల్
శాఖద్వారా రు. 200/-
శ్రీ డి. శ్రీనివాసాచారి జడ్.పి.యస్. నెక్కొండ 10-00
శ్రీ యన్. రాధాకిషన్‌రావు ,, ,, 10-00
శ్రీ జి. రాంనారాయణ ,, ,, 5-00
శ్రీ యం. వెంకూస ,, ,, 5-00
శ్రీ ష్టేష్ ,, ,, 20-00
శ్రీ సి. హెచ్. సుదర్శన్ ,, చంద్రుగొండ 6-00
శ్రీ బి. లచ్చిరెడ్డి ,, ,, 6-00

---

## మరణం: 6-5-1975 - సంస్మరణ

### శ్రీమతి ముషిని సరోజిని

ఆదర్శ గృహిణిగా, మాతృమూర్తిగా
ఆశాజ్యోతి అమరమూర్తివైనావు
నీవు తీర్చిన బాటలో నడుస్తాము
"తృతీయ వర్ధంతి"నాడు నీపవిత్ర స్మృతికి సంస్మరణగా

ఇట్లు,



భర్త: నాగభూషణం
(టీచరు)
కుమారులు: జగన్మోహన్
బి.ఎ.బి.ఎల్, అడ్వకేటు
వివేకానందమూర్తి
ఎం.ఎస్.సి ఎం.ఎ (సివిల్)
లెక్చరర్
కుమార్తెలు :
శ్రీమతి కె. ఉషారాణి
కుమారి రమాతులసి
" ఫణికుమారి
అల్లుడు :
శ్రీ కె. నాగేశ్వరరావు

శ్రీ బి. వెంకటేశ్వరరావు ,, ,, 6_00
శ్రీ డి. శ్రీనివాసాచారి ,, ,, 6_00
శ్రీ జె. కొమ్మయ్య ,, ,, 6_00
శ్రీ బి. చంద్రమౌళి ,, ,, 5_00
శ్రీ స్టాఫ్ ,, ,, 5_00
శ్రీ యం డి. వాసిక్‌ఖాన్, పి.యస్, గొల్లపల్లి 5_00
శ్రీ యం. వెంకటయ్య ముదిగొండ 5_00
శ్రీ స్టాఫ్, జడ్.పి.యస్.యస్. పెద్దకొర్పోల్ 13_00
శ్రీ బి. ఫ్రాన్సెస్‌రావు, యు పి. యస్., జల్లి 10_00
శ్రీ కె. రామాచారి ,, ,, 5_00
శ్రీ ఇ. మల్లారెడ్డి ,, ,, 5_00
శ్రీ పి. లక్ష్మారెడ్డి ,, ,, 5_00
శ్రీ యస్. పురుషోత్తమాచారి ,, , 5_00
శ్రీ సిహెచ్. సోమనర్సయ్య పి. యస్., గుండ్రపల్లి 5_00
శ్రీ జి. సత్తయ్య ,, ,, 5_00
శ్రీ పే యూనిట్ సూరుపల్లి షాప్ 22_00
శ్రీ జి. రామస్వామి, సి.పి.యస్., అప్పల్‌రావుపేట 5_00
శ్రీ వి. వీరాస్వామి, పి. యస్., వత్తిపాక 5_00
శ్రీ టి. తిరుపతయ్య ,, మామిండ్లపల్లి 5_00
శ్రీ పేయూనిట్ అప్పారావుపేట స్టాఫ్ 10_00

## అదిలాబాద్ జిల్లా

శ్రీ పి. మధుసూదనాచారిగారి ద్వారా రు. 105_00
శ్రీ ఆర్. శ్రీరామశర్మ, బెల్లంపల్లి 100_00
శ్రీ నారాయణరెడ్డి, బెల్లంపల్లి 5_00

## తూ. గో. జిల్లా, పి. గన్నవరం సమితి

కుమారి బి. ద్రౌపది - మామిడికుదురు 10_00
శ్రీ బి. బాపూజీ ,, 5_00
శ్రీ పి. సత్యనారాయణమూర్తి ,, 5_00
శ్రీ బి. సూర్యనారాయణ ,, 5_00
శ్రీ సిహెచ్. వెంకట్రావు ,, 5_00
శ్రీ పి. లక్ష్మణస్వామి - లూటుకుర్రు 10_00
శ్రీ యస్.వి. సత్యనారాయణ ,, 10_00



భవన నిధికి రు. 1116/- వాగ్దానంలో మొదటి వాయిదా రు. 500 పంపిన శ్రీ గాజుల రామారావు, పార్వతి దంపతులు, శ్రీరామపురం, రేపల్లె తాలూకా, గుంటూరుజిల్లా.

# శ్రీ లక్ష్మయ్యగార్ని గెల్పించండి
## ఎం. ఎల్. సి. మాణిక్యారావుగారి విజ్ఞప్తి

ఈ నెల 7వ, తేదిన కరీంనగర్ గవర్నమెంటుఆర్ట్సు జూనియర్. కాలేజిలో శ్రీ యం. భూమయ్యగారి అధ్యక్షతన, తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ శాసన మండలికి పోటీచేస్తున్న శ్రీ జి. లక్ష్మయ్యగారిని బలపరుస్తూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సమావేశము జరిపినది. శ్రీ పి. చక్రపాణి ఉపాధ్యాయ నాయకులకు స్వాగతము పల్కినారు. అధ్యక్షులు తమ స్వాగతోపన్యాసములో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతాలను, మేనేజిమెంట్లను, కేటగిరులను అధిగమించి ఏర్పడిన దనియు చక్కటి కార్యక్రమముల ద్వారా ముందుకు సాగుచున్నదనియు, త్వరలో కరీంనగరులోకూడ తమ శాఖను ఏర్పాటు చేసుకొనే అవకాశమున్నదని తెల్పినారు.

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె. నారాయణరావుగారు తమ ప్రారంభోపన్యాసములో యు. టి. యఫ్. ఆగస్టు 1974లో ఏర్పడి, 1975 జనవరిలో తెలంగాణాకు వ్యాపించినదనియు, అనేక ఉద్యమాలు నిర్వహించుట ద్వారా ప్రస్తుతము రాష్ట్రవ్యాప్త ఏకైక ఉపాధ్యాయ సంఘము అయినట్లు తెల్పినారు. రాష్ట్ర శాసనసభకు, ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రము పదివేల సంతకములతో అందజేయుట, ఉపాధ్యాయుల తక్షణ సమస్యలపై 20 వేల కార్డ్సు పోస్టుచేయించుట మా కార్యక్రమముకాగా, ఇతర సంఘాలు 20 అంశాలు, 12 అంశాల కార్యక్రమాలు నిర్వహించుటలో పోటీపడినవి. ఉపాధ్యాయులకు జరుగుచున్న అన్యాయాలను ఎదిరించి, వారికి అండగా నిలచినందువలన మా కార్యకర్తలను అత్యవసర పరిస్థితి కాలములో శ్రీయుతులు సూర్యనారాయణరాజు, కత్తెన్నగార్లకు జైళ్ళకు పంపించుట జరిగినది. అయినా మా కార్యకర్తలు ఆత్మస్థైర్యమును కోల్పోలేదు. నేటివిటీ, నిర్బంధ రిటైర్‌మెంటు జి. వో. లను ఉపసంహరించాలని, పెంచిన పనిగంటలు తగ్గించాలని రాష్ట్రవ్యాప్తముగా కార్యక్రమమును చేపట్టుట జరిగినది.

గుంటూరులో నాగార్జున యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ బాలయ్యగారి అధ్యక్షతన, వరంగల్‌లో కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ శ్రీ వెంకట్రామయ్యగారి అధ్యక్షతన బ్రహ్మాండమైన సదస్సుల నిర్వహించి ఉపాధ్యాయుల అసంతృప్తిని ప్రభుత్వము దృష్టికి తెచ్చుట జరిగింది. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ శాసన మండలికి శ్రీ యం. మాధవరావుగారికి గెలిపించుకొనుట జరిగినది. ప్రస్తుతము తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ శాసనమండలికి పోటీ చేస్తున్న శ్రీ జి. లక్ష్మయ్య మాసంఘ బాధ్యుడే అయినప్పటికి, మా

శ్రీ యస్. కామేశ్వరరావు ,, 5_00
శ్రీ పి. తాతారావు ,, 5_00
శ్రీ వై. సత్యనారాయణ ,, 5_00
శ్రీ కె. రామస్వామి ,, 5_00
శ్రీ బాల బాలాజీ పాఠశాల - అప్పనపల్లి 20_00
శ్రీ బి.హెచ్. బాబూరావు ,, 5_00
శ్రీ అహమ్మద్ హుస్సేన్ - పొన్నమండ 5_00
జడ్. పి. హెచ్. యస్.

32,120_25



# నిర్బంధ రిటైర్‌మెంట్‌కు గురయిన ఉద్యమ నిర్మాత

# శ్రీ కడలి గంగిశెట్టిగారికి తిరిగి పోస్టింగు

శ్రీ కె. గంగిశెట్టి సీనియర్ కార్యకర్త. తూ. గో. జిల్లా ముమ్మిడివరం సమితిశాఖ అధ్యక్షుడు, అత్యవసర పరిస్థితికాలంలో మేనేజిమెంటు దురాగ్రహానికి గురయి అక్రమంగా కంపల్సరీ రిటైర్ చేయబడ్డారు.

ఉద్యమాన్ని సహింపలేని సమితి బి.డి.ఓ. శ్రీ గంగిశెట్టి గారిని పిల్చి 'సంఘానికి రాజీనామా పెడితే ఉద్యోగం నిలుస్తుంద'ని వత్తిడిపెడితే దానికి నిరాకరించి నిలబడిన వ్యక్తి. 'ఉద్యమమా? ఉద్యోగమా?' అని అగ్నిపరీక్ష ఎదురైనపుడు ఉద్యమపక్షాన నిలబడినందుకు కక్షాచర్యకు గురయ్యారు.

రాష్ట్రసంఘం, యం.యల్.సి.ల సహకారంతో ఆయనకు తిరిగి ఉద్యోగ నియామకం జరిగింది. అయితే కసితోక మసిపూసుకొన్నట్టు తిరిగి బి. డి. ఒ. పక్షపాత దృష్టితో ఆయన పనిచేసిన స్కూలుకు వేయకుండా దూరంగా పోస్టింగు ఇచ్చారు.

శ్రీ గంగిశెట్టిగారికి పోస్టింగు రావటం ఉపాధ్యాయులంతా హర్షించారు. ఉద్యమ విజయంగా అభివర్ణించారు.

★

---

సంఘ అధికార అభ్యర్థిగా పోటీ చేయుటలేదు. ఎన్నికల విషయములో ప్రతి సభ్యునికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యములు ఉండాలన్న నియమానికి కట్టుబడిఉన్న సంఘం మాది, ఇందువలన మా నియమావళి మేరకు శ్రీ జి. లక్ష్మయ్యను ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ బలపరుస్తున్నది. ఆయన గెలుపుకు హృదయపూర్వకముగా కృషి చేస్తున్నది. ఈ జిల్లాలోని ఉపాధ్యాయులు కూడ తమ ప్రథమ ఓటునిచ్చి శ్రీ జి. లక్ష్మయ్యగారిని గెలిపించాలని కోరుతూ తమ ఉపన్యాసమును ముగించినారు.

ఆ తర్వాత ఉపాధ్యాయ యం. యల్. సి. శ్రీ యం. జె. మాణిక్యారావుగారు మాట్లాడుతూ, తాము శాసన మండలికి ఎన్నికైనది గుంటూరు, ప్రకాశం జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలికి అయినప్పటికి, రాష్ట్రవ్యాప్తముగా అన్నితరగతుల ఉపాధ్యాయుల సమస్యలను సేకరించి, వాటిని చర్చకు పెట్టుటద్వారా అందరి ఉపాధ్యాయుల ప్రతినిధిగా వ్యవహరించుచున్నానని తెలిపినారు. ప్రసాద్ పేకమీషన్ ఉపాధ్యాయుల స్కేల్సు విషయములో చూపించిన వివక్షతలను ఎత్తిచూపి, వాటిని ఇతర ఉద్యోగులతో సమానముగా ఇవ్వక పోవటాన్ని నిరసించినారు. ఒకేమాదిరి అర్హతలు కలిగిన వారికి వేరు వేరు వేతనములను ఏర్పాటు చేయటాన్ని విమర్శించినారు. ప్రభుత్వ విద్యాశాఖపట్ల చిన్నచూపుతోనున్నది. సమైక్య ఉద్యమముద్వారానే మనం మనసమస్యలను సాధించుకోకల్గుతాము. అన్నిమేనేజిమెంట్లను రద్దుచేసి ఒకేమేనేజిమెంట్ క్రిందకు విద్యను తేవాలని మనం కోరుతున్నాము.

ఒకే సర్వీసుకల్గిన ఉపాధ్యాయుడు ఎక్కడున్నా సమాన వేతనాన్నిపొందుట, ఆవిధముగా పొందేటందుకు మనం సహకారాన్ని అందచేయుట అందరి ఉపాధ్యాయుల ధ్యేయముగా ఉండాలి. ఇక నేను ఇచ్చటికి రావటంలో ప్రధానోద్దేశ్యము శ్రీ జి. లక్ష్మయ్య నా శిష్యుడు, మిత్రుడు. అంతేగాక ఉపాధ్యాయ ఉద్యమానికి చేసిన త్యాగాలుకూడ ఉన్నవి. ఈయనను బలపరచుట నాధర్మము. రెండవ కారణము ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌వారు నా ఎన్నికల సమయములో ప్రధానపాత్ర వహించినారు. నన్ను ఆవిధముగా బలపరచిన ఇతర సంఘములుకూడ ఉన్నవి. ఇందువలన ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌వారు ఏర్పాటుచేసిన ఈ ఎన్నికల మీటింగులో పాల్గొని శ్రీ జి. లక్ష్మయ్యగారికి మీ ప్రథమ ఓటునిచ్చి గెలిపించాలని ఈ జిల్లా ఉపాధ్యాయులను కోరుచున్నానని విజ్ఞప్తి చేశారు. వివిధ మేనేజిమెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులువేసిన అనేకప్రశ్నలకు ఓపికగా సమాధానములిచ్చినారు. ఆసమాధానములతో ఉపాధ్యాయులు చాల సంతృప్తి జెందినారు.

అభ్యర్థి శ్రీ జి. లక్ష్మయ్యగారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమునకు పోరాటవేదికగా శాసనమండలి ఉపయోగించుకొనాలని, ఇందువలననే తాను ఉపాధ్యాయ శాసనమండలికి పోటీ చేస్తున్నట్లు తెల్పినారు. మేనేజిమెంట్లను సృష్టించిన వ్యవస్థపైన మన పోరాటము సాగించవలసినదిపోయి మనలో మనము స్పర్థలను పెంచుకొని విడివిడిగా సంఘాలను ఏర్పాటుచేసుకొన్నందు వలన ప్రయోజనము ఉండబోదని తెలియజేసినారు. అన్నితరగతుల ఉపాధ్యాయుల హక్కుల రక్షణకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెల్పినారు. శాసనమండలి వెలుపల కూడా బలమైన ఉపాధ్యాయ ఉద్యమము వున్నప్పుడే మండలిలో సభ్యుల ప్రసంగాలకు విలువ వుంటుంది. ధైర్యముగా వ్యవహరించ గల్గుతాము. ఉపాధ్యాయులకు సేవ చేయాలన్న తలంపుతో తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గమునకు పోటీచేస్తున్నానని తెల్పుతూ, ఉపాధ్యాయులు తమ ప్రథమ ఓటునిచ్చి గెలిపించవలసినదిగా కోరినారు.

రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఆర్. రాఘవయ్య కాలేజి ఆడిటోరియమ్‌లో సమావేశము జరుపుకొనుటకు అనుమతించి నందులకు ప్రిన్సిపాల్ శ్రీ కె. సీతారామారావుగారికి, యం.యల్.సి. యం.జె. మాణిక్యారావుగారికి కృతజ్ఞతలు తెల్పుతూ వందన సమర్పణ చేశారు.

★

స్థాపితం : 1939 సం॥ ఫోన్లు : 73467, 77052

# లక్ష్మీ జనరల్ స్టోర్సు

## బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ_2

నాణ్యము, మన్నిక, గ్యారంటీ రంగులుగల అన్నిరకముల వస్త్రములను మాత్రమే సరసమైన ధరలకు సప్లయి చేయుటలో ఆంధ్రదేశమునందు ప్రఖ్యాతి చెందిన ఏకైక సంస్థ.

గ్యారంటీ రంగులు నాణ్యమైన అసలు వెండి బంగారు జరీతో తయారు చేయబడిన డీలక్సు అండ్ స్పెషల్ క్వాలిటీ కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, అరణి పట్టుచీరలు, 100% టెరిలిన్, టెరికాటన్ దిగ్విజయ ఉలెన్ మిల్సు టెరీన్, టెరివూల్ షర్టింగులు, కోటింగులు సప్లయి మా ప్రత్యేకత ఒ.సి.యం. మిల్సు.

తక్కువ ధరలను చూచి నకిలీ రకములనుకొని మోసపోకండి. నేత చీరెలు రంగు పోయినచో వాపసు

## లక్ష్మీ డిపార్టుమెంటు స్టోర్సు ఫోన్ : 75033

## బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ_2

అత్యుత్తమైన ఆహారపదార్థములను సేకరించి పరిశుభ్రముగా బాగుచేయించి ప్రజానీకమునకు సప్లయి చేయవలెననే మహదాశయముతో ప్రారంభింపబడి ప్రజల మన్ననలను పొందుతూ దిగ్విజయంగా నిర్వహించబడుచున్న ఆంధ్రదేశమునందలి మొట్టమొదటి డిపార్టుమెంటుస్టోర్.

నాణ్యమైన వస్త్రములు, పట్టుచీరెలు, టెరిలిన్సు టాయిలెట్లు, ఫ్యాన్సీ సామానులు వగైరా లభించును.

నాణ్యతకు, నమ్మికకు, శుభ్రతకు ప్రఖ్యాతి చెందినది. విజయవాడ వచ్చినప్పుడు తప్పక మా షాపునకు దయ చేయండి.

## లక్ష్మీ షోరూమ్ ఫోన్ : 77055

## బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ_2

ఆంధ్రదేశములో మిక్కిలి పెద్దదైన ప్రత్యేక ఆధునిక బిన్నీ బట్టల షాపు

నాణ్యములో, మన్నికలో, రంగుల గ్యారంటీలో, ధర సరసత్వములో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అన్ని రకముల బిన్నీ వస్త్రములు మావద్ద కోకొల్లలుగా మిల్లువారి చేతను, ప్రభుత్వము వారి చేతను నిర్ణయింపబడిన కంట్రోలు ధరలకు లభించును.

స్కూలు పిల్లల యూనిఫారములకు కావలసిన అన్ని రకముల వస్త్రములను లభించును.

కాకిడ్రిల్లు, బ్లూడ్రిల్లు, తెలుపుడ్రిల్లు రకముల స్టాఫ్ యూనిఫారముల నిమిత్తము పెద్ద మొత్తములు సప్లయి చేయగలము.

## లక్ష్మీ సిల్కు హౌస్

## రామచంద్రరావు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ.

విజయవాడ గవర్నరుపేట తూర్పు ప్రాంతవాసులకు అందుబాటులో వుండుటకే భారీ ఎత్తున నూతనముగా ప్రారంభింపబడిన ఆధునిక ఫాషన్ వస్త్రములషాపు, అన్నిరకముల నాణ్యమైన, గ్యారంటీ కల మిల్లు, చేనేత, సిల్కు, టెరిలిన్, పోలియస్టర్, ఫులెన్, టెరివూల్ వస్త్రములు రిటైలుగాను, హోల్‌సేల్‌గాను సరసమైన ధరలకు లభించును.

## M/s. శిష్టా లక్ష్మీపతి శాస్త్రి (ఫరం) ఫోన్ : 77052 Extn.

లక్ష్మీ జనరల్ స్టోర్సు మేడమీద 2వ అంతస్థులో

## బ్రాంచి : కాంగ్రెసు ఆఫీసురోడ్డు, విజయవాడ_2

మావద్ద స్త్రీల డ్రెస్ మెటీరియల్ రకములు, రూబియా లాన్స్, ప్రింటు లాన్సు, చికిన్ ఫుల్‌వాయిల్సు సెల్ఫ్ డిజైనులుగల చికెన్ లాన్సు, పిల్లల రెడీమేడ్ గౌన్లు, ఫ్రాకులు, బాబా సూట్లు, గ్లాస్కో మల్లులు — గ్యారంటీ రంగులు కలవి సరసమైన ధరలకు లభించును.

పిల్లల స్కూలు యూనిఫారము బట్టలు అన్ని స్కూళ్ళవి విరివిగా లభించును.

# తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గంలో యు.టి.యఫ్. అభ్యర్థియెడ సర్వత్రా ఆదరణ

## శ్రీ జి. లక్ష్మయ్యగారి విజయానికి కార్యకర్తల దీక్ష

తూర్పు తెలంగాణా నియోజకవర్గానికి యు. టి. యఫ్. బలపరుస్తున్న అభ్యర్థిని ప్రకటించటానికై వివిధజిల్లాల ప్రతినిధులు ఖమ్మంలోని గుమాస్తాల సంఘ భవనంలో శ్రీ పి. సత్యనారాయణ (ప్రధాన కార్యదర్శి, నల్గొండ జిల్లాశాఖ) అధ్యక్షతన 2-4-78 న సమావేశం జరిగింది.

రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు సమావేశాన్ని ప్రారంభిస్తూ "శాసనమండలి వెలుపల ఉపాధ్యాయవర్గం చేసే పోరాటాలకు శాసనమండలి లోపల ప్రతిబింబించే వ్యక్తిగా యం. యల్. సి. ఉపయోగించాలనీ, అప్పుడే సత్ఫలితం చేకూరుతుందనీ అన్నారు. పిదప టి. జి. సి. టి. ఎ. అధ్యక్షులు శ్రీ సి. రామయ్యగారు ప్రసంగిస్తూ 'ఉద్యమం ఉపాధ్యాయ సమస్యలకే పరిమితంగాక ప్రగతిశీల భావాలతో సామాజిక మార్పుకు కృషి చేయాలని, దానికి యం. యల్. సి. పదవి దోహద పడాలనీ ఉద్బోధించారు. ప్రజా సమస్యలపట్ల సంఘాలకు సరియైన దృక్పథం ఉండాలని, అది లేకపోవటం వల్లనే సంఘాల్లో సంక్షోభం ఎర్పడుతున్నదని, చివరికి పదవే పరమార్థంగా ఎన్నికైనవారు భావిస్తున్నారని, ఈ వైఖరి మార్చే దృఢసంకల్పంతో యు. టి. యఫ్. అభ్యర్థిని నిలపాలనీ అన్నారు. పిదప శ్రీ మైనేని నిర్దిష్ట కార్యక్రమంతో శాసనమండలి వేదికను ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. శ్రీ టి. సూర్యనారాయణ (ఎకడమిక్ శక్రటరీ, టి, జి. సి. టి. ఎ.) మాట్లాడుతూ తగు నిర్ణయంతో యు. టి. యఫ్ ముందుకు పోతుందనే విశ్వాసాన్ని ప్రకటించారు.

శ్రీ సి. రామయ్యగారు కొన్నిఅనివార్య కారణాలవల్ల తాను పోటీ చేయలేకపోతున్నట్టు, అయినా తన పూర్తి సహకారాన్ని యు.టి.యఫ్. అభ్యర్థికి అందజేస్తానని వాగ్దానం చేసిన పిదప శ్రీ కృష్ణమూర్తి (అధ్యక్షుడు, నల్గొండశాఖ) శ్రీ జి. లక్ష్మయ్యగారి పేరును ప్రతిపాదించగా అన్ని జిల్లాల ప్రతినిధులు దానితో ఏకీభవించి కరతాళాల ద్వారా తమ ఆమోదాన్ని తెల్పారు

శ్రీ కె. నారాయణరావు (రాష్ట్ర సంఘాధ్యక్షులు) సంఘం తరపున శ్రీ లక్ష్మయ్యగార్ని బలపరుస్తున్నట్టు సమావేశ నిర్ణయాన్ని ప్రకటించారు శ్రీ సి. రామయ్యగారు లక్ష్మయ్యగారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. శ్రీ లక్ష్మయ్యగారు మాట్లాడుతూ ఉద్యమాన్నికి తానొక సమిథలా ఉపయోగింపగలనని ప్రకటించారు

లక్ష్మయ్యగారి విజయాన్ని కాంక్షిస్తూ శ్రీ పి. సత్యనారాయణ అప్పటికప్పుడు రు 120/-లు రాష్ట్ర సంఘాధ్యక్షులకు అందజేశారు. అదే విధంగా శ్రీ బి. నరసింహారావు రు 125/- శ్రీమతి బి. సీతాకుమారి రు 125 - శ్రీ డి. రామచంద్రయ్య రు 125/- శ్రీ బి. సుబ్బరాజు రు 100/- శ్రీ బి. సూర్యనారాయణ రు 100/- శ్రీ కె. చిన్నారావు రు 116/-లు విరాళాల్ని సభలో ప్రకటించారు.

## నియోజకవర్గంలో విస్తృత పర్యటనలు

అభ్యర్థి ప్రకటన జరగగానే కార్యకర్తలు పని విభజన చేసు



కొని ఖమ్మంజిల్లాలో దాదాపు అన్ని విద్యాలయాల్ని దర్శించి కరపత్రాన్ని ప్రతి ఉపాధ్యాయునికి అందించి యు.టి యఫ్ బలపరుస్తున్న శ్రీ లక్ష్మయ్యగారికి మొదటి ఓటువేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించటం జరిగింది. సర్వే సర్వత్ర ఉపాధ్యాయులు తమ హర్షామోదాల్ని తెల్పుతూ అభ్యర్థి విజయానికి తమ తోడ్పాటు వెల్లడించారు.

అలాగే శ్రీ కె. నారాయణరావు, శ్రీ జి. లక్ష్మయ్యగార్లు నిజామాబాద్ జిల్లా పర్యటించి మిత్రుల్ని సమావేశ పరిచి తోడ్పాటు కోరటం జరిగింది. అన్ని పాఠశాలలకు కరపత్రాలందించటమేగాక కార్యకర్తలు విస్తృతంగా కదిలి పనిచేయటానికి కార్యక్రమం తీసుకున్నారు. ఎన్నికలనిధి విరాళాల వసూళ్ళకు పూనుకున్నారు.

నల్గొండజిల్లా యు. టి. యఫ్. కార్యవర్గం సమావేశమై విస్తృత పర్యటనకు కరపత్రాలందించి ఓట్ల నభ్యర్థించటానికి పూనుకొన్నారు.

ఆదిలాబాద్ జిల్లాశాఖ విస్తృత ప్రచారానికి ప్రాతిపదికగా కరపత్రాన్ని ఉపాధ్యాయుల కందించారు.

కరీంనగర్ జిల్లాలో శ్రీ ఆర్. రాఘవయ్య మిత్రుల్ని కలిసి ప్రచారానికి ఏర్పాట్లు చేయటం జరిగింది.

వరంగల్ జిల్లాశాఖ కరపత్రాలందించి, విరాళాల వసూళ్ళకు పూనుకొన్నది. వరంగల్ పట్టణశాఖ శ్రీ మైనేని అధ్వర్యాన ఏప్రిల్ 10, 11 తేదీలలో సర్వశ్రీ పి. చక్రపాణి, జి. కొమరయ్య, పి. నాగభూషణం, యం. లక్ష్మీనారాయణ, అస్గరలీ, వై. డి. శౌరయ్య, సూర్యనారాయణ, ఎ. యల్. కాంతారావు, యస్. రామస్వామి, కె. వెంకట రామనర్సయ్య మొదలగు వారితో దళంగా కదిలి విద్యాలయాల్ని దర్శించి ప్రతి ఉపాధ్యాయుడికి కరపత్రా లందించి శ్రీ లక్ష్మయ్యగారిని గెలిపించవలసిందిగా అభ్యర్థించటం జరిగింది.

అలాగే ఏప్రిల్ 13 న సర్వశ్రీ జి. కొమరయ్య, జె. కనకయ్య, కె. మోహన్, రాజకొమరయ్య, యం. భూమయ్య, యం. లక్ష్మీనారాయణ, పి. చక్రపాణి, అజ్గరలీ, వై. జి. శౌరయ్య, సోమనర్సయ్య, పి. సి. రాఘవరావు, జి. రాంచందర్, వెంకటస్వామి, నాగభూషణం, జి. మల్లయ్య, రామస్వామి, జి.సమ్మయ్య మొదలగు వారితోదళంగా హన్మకొండ, ఖాజీపేటల్లోని విద్యాలయాల్ని దర్శించి ఓట్ల నభ్యర్థించటం జరిగింది.

దానితో వినూతన అనుకూల వాతావరణం ఏర్పడటమేగాక యు. టి. యఫ్ అభ్యర్థియెడ, సంఘ కార్యక్రమాలయెడ అపారాదరణ ఉపాధ్యాయులనుండి ద్యోతకమయింది.

వరంగల్‌లో కేంద్ర ఎన్నికల కార్యాలయం ప్రారంభించి విస్తృత ప్రచారానికి కార్యక్రమం తీసుకోబడింది.

# యు.టి.యఫ్. నూతన కౌన్సిళ్ళ సమావేశాలు

రాష్ట్రమంతటా యు.టి.యఫ్. జిల్లా, సమితి, పట్టణశాఖల నూతన కౌన్సిళ్ళ సమావేశాలు అత్యుత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. యువ కార్యకర్తలెందరో కార్యవర్గాలలోకి ఎన్నుకోబడి సంఘం మరింత పుష్టిగా, పటిష్టంగా, సమరశీల సంస్థగా పురోగమించేందుకు తగు నిర్మాణం జరిగింది.

"నూతన శాస్త్రీయ విద్యావిధానం అమలులోకి తేవాలి;

విద్య రాష్ట్ర జాబితాలోనే ఉండాలి. అన్ని స్థాయిల్లోనూ మాతృభాషల్లోనే విద్యాబోధన జరగాలి; ఉపాధ్యాయుల బిడ్డలకు కాలేజీ స్థాయిదాకా ఉచిత విద్యాబోధన సౌకర్యం కల్పించాలి;

విద్యాహక్కు, పనిహక్కు రాజ్యాంగంలో పొందుపరచాలి;

ఉద్యోగం చూపాలి లేదా నిరుద్యోగభృతి యివ్వాలి;

ధరల్ని అదుపులో పెట్టాలి;

ఎయిడెడ్, స్థానికసంస్థల మేనేజిమెంట్ల నుండి పాఠశాలలన్ని తప్పించి కొఠారీ సూచించిన చట్టబద్ధమైన విద్యాబోర్డులకు అప్పగించాలి;

ఎయిడెడ్ సంస్థలకిచ్చే గ్రాంట్లను జనరల్ బడ్జెట్‌లోచేర్చి నెలనెలా సక్రమంగా జీతాలందేట్టు చూడాలి;

ఎయిడెడ్ టీచర్లకు ఉపాధ్యాయ సంక్షేమ పథకం అమలు పరచాలి;

కేంద్రంతో సమానంగా కరువు భత్యం పెంచాలి;

ఉద్యోగ విరమణ వయస్సు 60ఏండ్లకు పెంపుదల చేయాలి;

ప్రభుత్వోద్యోగులకున్న అన్నిసౌకర్యాలు, అన్నిమేనేజిమెంట్ల టీచర్లకు వర్తింప జేయాలి;

1969 నుండి లిబరలైజ్‌డ్ పెన్షన్ సౌకర్యం వర్తింప జేయాలి;

నిర్బంధంగా రిటైరైన ఉద్యోగులందరికి వెంటనే తిరిగి ఉద్యోగాలివ్వాలి;

ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రాథమిక పాఠశాలల్లో 1:20 గాను ఉన్నత పాఠశాలల్లో 1:30 గాను, ఏజన్సీ పాఠశాలల్లో 1:10 గాను ఉండేట్టు వెంటనే ఉత్తర్వు లివ్వాలి;

1968 పూర్వపు ఎరియర్స్ వెంటనే విడుదలచేసి, ఉపాధ్యాయులకు బట్వాడా చేయాలి;

అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు సెలక్షన్‌గ్రేడ్ అమలు పరచాలి;

సి.డి. పూర్తిగా అందరికీ చెల్లించాలి;

గ్రామ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి ఇంటి అద్దె, రూరల్ అలవెన్స్ ఇవ్వాలి;

ఉద్యోగుల బిడ్డల విద్యా సౌకర్యానికి ఆదాయ పరిమితి పది వేలకు పెంచాలి;

జూనియర్ కాలేజీ లెక్చెరర్లకు యు.జి.సి స్కేళ్ళు తక్షణం అమలు పరచాలి;

రెడ్‌టేపిజం, లంచగొండి తనాల్ని అరికట్టాలి;

—మొదలగు జనరల్ డిమేండ్లతో, స్థానిక సమస్యలకు చెందిన వివిధ తీర్మానాలు అన్నిచోట్లా ఆమోదింపబడ్డాయి.

**తెలంగాణా తూర్పు ఉపాధ్యాయనియోజకవర్గంలో శ్రీ జి. లక్ష్మయ్యగారి అభ్యర్థిత్వాన్ని** బలపరుస్తూ వారిని గెలిపించటానికి తమ సన్నద్ధత అన్నిచోట్లా ప్రదర్శింపబడింది.

ఆయాచోట్ల ఎన్నికైన ఆఫీసుబేరర్లను, తదితర వివరాలను ఈక్రింద యిస్తున్నాం. —సం॥

**గుంటూరుజిల్లా,పిడుగురాళ్ళసమితి:** 16-4-78న పిడుగురాళ్ళ జడ్.పి. హైస్కూలులో శ్రీ యన్. కేశవరెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీ మైనేని, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ టి. అంజిరెడ్డి హాజరై సందేశాలిచ్చారు. మొదట జిల్లా కార్యదర్శి శ్రీ వి. విశ్వనాధం పల్నాటి ఏరియాలో సంఘ వ్యాప్తిని సమీక్షించారు. సమితి శాఖ కన్వీనర్ శ్రీ జె. ప్రకాశరావు కృషి రిపోర్టు ప్రవేశపెట్టారు. నివేదికలు ఆమోదించిన పిదప శ్రీ టి. అంజిరెడ్డి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ యన్. కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ యం. రామమూర్తి, శ్రీ జె. ప్రకాశరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి. జాన్‌లింకన్, కార్యదర్శులుగా శ్రీ వి. సుబ్బరామయ్య, శ్రీ పి. మోజెస్ మరి 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**ఖమ్మం జిల్లా అశ్వారావుపేట సమితి :** శ్రీ వి. సుందరరావు అధ్యక్షత 16-4-78 న అశ్వారావుపేట జడ్. పి హైస్కూలులో జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి. మల్లిఖార్జునరావు హాజరై సందేశమిచ్చారు. సమితి యూనిట్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. సుదర్శనశాస్త్రి సమర్పించిన కృషి, ఆర్థిక నివేదికలు చర్చానంతరం ఆమోదించబడ్డాయి. పిదప అధ్యక్షుడుగా శ్రీ వి. సుందరరావు; ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ సి. హెచ్. హనుమంతరావు, టి. పరంధామయ్య, మన్సూర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి. సుదర్శనశాస్త్రి, కార్యదర్శులుగా సర్వశ్రీ సి. హెచ్. సత్యనారాయణ, వి. శ్రీధర్‌రావు, రామమోహనరావుగార్లు ఎన్నికయ్యారు.

**మధిర సమితి :** శ్రీ వి.ఎల్. నరసింహారావుగారి అధ్యక్షతన మధిర జూనియర్ కాలేజీ ఆవరణలో 19-4-78 న జరిగింది. శ్రీ ఎం. మాధవరావు (ఎం.ఎల్.సి.) శ్రీ మైనేని, శ్రీ ఆర్. పురుషోత్తమరావు (జిల్లా కార్యదర్శి) హాజరై సందేశ మిచ్చారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కృష్ణయ్య సమర్పించిన కృషి, ఆర్థిక నివేదికలు చర్చానంతరం ఆమోదించబడ్డాయి.

పిదప శ్రీ ఆర్. పురుషోత్తమరావు పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ జి.యస్. బెంజిమన్, ఉపాధ్యక్షులుగా సర్వ శ్రీజి.విశ్వనాధరావు, వై. రంగారెడ్డి డి. వి. సుబ్బారావు, కె.వి.యస్. ప్రకాశరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. కృష్ణయ్య కార్యదర్శులుగా సర్వశ్రీ జి. మల్లయ్య, డి.వి.కె. ప్రసాద్, యం. వెంకటప్పారెడ్డి, శ్రీ వి. వి. రాఘవులు ఎన్నికయ్యారు.

నూతనాధ్యక్షులుపత్రిక జీవితచందా ప్రకటించటంతో దాదాపు పది జీవిత చందాల వాగ్దానాలు సభలో ప్రకటింపబడ్డాయి.

**కూనవరం సమితి :** సమితి యూనిట్ సర్వసభ్య సమావేశం 9-4-78న గౌరీదేవిపేటలో జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ జి.

లక్ష్మయ్య అధ్వర్యాన జరిగింది. అధ్యక్షులుగా శ్రీ ఆర్. దానయ్య, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ యం. యల్. నరసింహారావు, కె. రాములు ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. హనుమంతరావు, కార్యదర్శులుగా సర్వశ్రీ యం. రంగారావు, జి. భూషణరావు మరి 5గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

**కల్లూరు సమితి :** శ్రీ బి.నరసింహారావు అధ్యక్షతన 16-4-78 న కల్లూరులో సమావేశం జరిగింది. జిల్లాకార్యదర్శి శ్రీ యస్. అనంతకుమార్ సంఘనిర్మాణాన్ని సమీక్షించారు. పిదప జిల్లాశాఖ ఉపాధ్యక్షులు శ్రీ రాజారావు పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ బి. నరసింహారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ యస్. విజయకుమార్; శ్రీ యన్. ప్రకాశరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం. సత్యనారాయణ, కార్యదర్శులుగా శ్రీ వై. కృష్ణమూర్తి, శ్రీ యాదగర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీ యం. సీతారామయ్య, శ్రీ బి. శేషయ్య ఎన్నికయ్యారు.

**వరంగల్ జిల్లా, మహబూబాబాద్ సమితి :** శ్రీ కె. మధుసూదనరావు అధ్యక్షతన 9-4-78న మహబూబాబాద్‌లో సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ జి మల్లయ్య, శ్రీ వేదాచారి (మరిపెడ సమితి)గార్లు హాజరై సందేశాలిచ్చారు. పిదప అధ్యక్షులుగా శ్రీ కె. మధుసూదనరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఆర్. నరసింహారావు, శ్రీ పి. కాశేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం. సుదర్శనం, కార్యదర్శులుగా శ్రీ యం. వెంకటయ్య, శ్రీ టి. సర్వేశ్వరరావు మరి 6 గురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**వర్ధన్నపేట సమితి :** 16-4-78 న శ్రీ పి. చక్రపాణి (వరంగల్ పట్టణశాఖ అధ్యక్షుడు) పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ జి. భద్రయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ యస్. కొమరయ్య, శ్రీ యస్. భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. సోమయ్య, కార్యదర్శులుగా శ్రీ బి. వెంకట నరసయ్య, శ్రీ వి. లక్ష్మీనారాయణ మరి 10 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**మరిపెడ సమితి :** శ్రీ కె. మాధవరావు అధ్యక్షతన మరిపెడ సమితి సమావేశం 16-4-78న జరిగింది. శ్రీ జి. మల్లయ్య గారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా, శ్రీ కె. మాధవరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. గోపాల్‌రెడ్డి, శ్రీ ఎ. సాయులు, ప్రధానకార్యదర్శిగా శ్రీ వై. వేదాచారి, కార్యదర్శులుగా శ్రీ కె. గణపతి, శ్రీ యం. నరసింహాచారి మరి 10 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**మహబూబ్‌నగర్ జిల్లా, కొల్లాపురం సమితి :** శ్రీ పి. రంగయ్య అధ్యక్షతన 16-4-78న కొల్లాపురంలో జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ డి. వెంకటరెడ్డి సమర్పించిన కృషి, ఆర్థిక నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. శ్రీ ఆర్. రాంరెడ్డి జిల్లా సంఘం తరపున హాజరై సందేశం ఇచ్చారు. పిదప శ్రీ సి. జంబులయ్య, శ్రీ ఆర్.రాంరెడ్డి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీజె. వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ యం. వెంకటరెడ్డి, శ్రీ బి. సుంకిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యల్. నాగిశెట్టి, కార్యదర్శులుగా శ్రీ ఆర్. బాలయ్య, శ్రీ యం. లోకనాథం ఎన్నికయ్యారు.

**ఆమనగల్లు సమితి :** జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. విజయకుమార్ అధ్యక్షతన 16-4-78 న స్థానిక జడ్. పి. హైస్కూలులో సమావేశం జరిగింది. సమితిశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. హన్మంతరెడ్డి, శ్రీ బ్రహ్మానందం కార్యకలాపాల నివేదికలు సమర్పించారు. చర్చల్లో పలువురు పాల్గొన్న పిదప నివేదికలు ఆమోదింపబడ్డాయి. పిదప అధ్యక్షులుగా శ్రీ కె. లక్ష్మయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ యస్. దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి. మల్లయ్య, కార్యదర్శులుగా శ్రీ బ్రహ్మానందం, శ్రీ బాలయ్య మరి 5 గురు కార్యవర్గ సభ్యులు, ముగ్గురు జిల్లా కౌన్సిలర్లు ఎన్నికయ్యారు.

**ఆదిలాబాద్ జిల్లా, సిరిపూర్ కాగజ్‌నగర్ శాఖ:** కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శ్రీ ముజాఫ్ఫల్లాఖాన్ పర్యవేక్షణలో 15-4-78 న ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ యస్. సుధాకర్, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ షేక్‌చంద్, కె. గణపతి, యం. ఎ. జబ్బార్, జి. ఫ్రాన్సిస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. వసంతరావు, కార్యదర్శులుగా సర్వశ్రీ కె. రాజేశ్వరరావు, యం. డి. నూర్‌మహమ్మద్, కె. రాజేశ్వరరావు, యస్. భాగ్యారావు గార్లు, జిల్లా కౌన్సిలర్లుగా శ్రీ ఆర్. మురళీధర్, శ్రీ జి. జగదీశ్వర్ గార్లు ఎన్నికయ్యారు.

**కర్నూలు జిల్లా, కోడుమూరు సమితి :** 26-3-78న శ్రీ జి. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా శ్రీ ఎ. చెన్నకేశవరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ జి. జాన్సన్, శ్రీ కె. శ్రీరాములు, ప్రధానకార్యదర్శిగా శ్రీ డి. అబ్దుల్ అజీజ్, కార్యదర్శులుగా శ్రీ యం. తిమ్మన్న, శ్రీబి.తిప్పన్న కోశాధికారిగా శ్రీ బి. కృష్ణారెడ్డి మరి 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**విశాఖజిల్లా, పెందుర్తి సమితి:** శ్రీ జి. రామకృష్ణారావు అధ్యక్షతన కణితి ప్రాథమిక పాఠశాలలో కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ వై. ఆనందరావు సమర్పించిన కృషి నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీ పి. సాంబమూర్తి, శ్రీ ఎ. బాబూరావుగార్లు యు.టి.యఫ్ కార్యక్రమాలను, నిర్మాణాన్ని వివరించి ఉద్బోధించారు. పిదప అధ్యక్షులుగా శ్రీ జి. రామకృష్ణారావు ఉపాధ్యక్షుడుగా శ్రీ యస్. అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వై. ఆనందరావు, కార్యదర్శిగా శ్రీ వై. సుబ్బారావు మరి 4గురు జిల్లా కౌన్సిలర్లు ఎన్నుకోబడ్డారు.

**నెల్లూరుజిల్లా, కోవూరు సమితిశాఖ :** నార్త్ రాజుపాలెం హైస్కూలులో శ్రీ వి. పరబ్రహ్మాచారి అధ్యక్షతన 26-3-78న కౌన్సిల్ సమావేశం జరిగింది. రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ డి. రామిరెడ్డి, జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ టి. కొండాచారి హాజరై ఉపాధ్యాయుల వివిధసమస్యల్ని తేటపరిచి సందేశాలిచ్చారు. పిదప అధ్యక్షులుగా శ్రీ జె. వెంకయ్య, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ బి. శంకరయ్య, పి. చలపతిరావు, ఎం. పోతయ్య, పి. కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ మహమ్మద్ అబ్దుల్‌రసూల్, కార్యదర్శులుగా శ్రీ సి. నారాయణమూర్తి, ఆర్. మాలకొండయ్య, కె. వెంకటరత్నం, కె. రఘురామరెడ్డి మరి 10 మంది కార్యవర్గసభ్యులు 16 మంది జిల్లా కౌన్సిలర్లు ఎన్నికయ్యారు.

సమితి సభ్యత్వం 341, పత్రికలు 74 పూర్తయ్యాయని కార్యదర్శి తన నివేదికలో వెల్లడించారు.

**తూర్పు గోదావరి జిల్లా, రాజోలు సమితి :** శ్రీ యస్. రామకృష్ణంరాజు అధ్యక్షతన మల్కిపురంలో 16-4-78 న నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. కార్యదర్శి శ్రీ డి. జనార్ధన రావు సమర్పించిన కృషి, ఆర్థిక నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి.సూర్యనారాయణరాజు పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ ఎ. సూర్యనారాయణరాజు, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ కె. గోపయ్య. బి. నరసింహస్వామి, యస్. రామకృష్ణంరాజు. ఎ.వి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. సింహాచలం, కార్యదర్శులుగా సర్వశ్రీ కె. సత్యనారాయణరాజు డి జనార్ధనరావు, ఐ. సూర్యనారాయణమూర్తి, సిహెచ్. ప్రకాశ రావు మరి 11 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**రాయవరం సమితి :** 9-4-78 న సోమేశ్వరంలో శ్రీ కె. నరసింహమూర్తి అధ్యక్షతన జరిగింది. జిల్లా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ జి. చిట్టెయ్య, డి. మీరాసాహెబ్‌గార్లు సందేశాలిచ్చారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకటరత్నం సమర్పించిన నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. పిదప అధ్యక్షులుగా శ్రీ కె. నరసింహమూర్తి, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ ఎన్. వెంకటరత్నం, పి. జానకిరాం, ఎం. సత్యనారాయణమూర్తి, యం. భరతుడు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. చిట్టిబాబు, కార్యదర్శులుగా సర్వశ్రీ జె. నరసింహమూర్తి, ఎం. నారాయణమూర్తి, వి. వి రమణమూర్తి, ఐ. వి. వి. సత్యనారాయణమూర్తి ఎన్నికయ్యారు.

**రాజానగరం సమితి :** శ్రీ కె. బ్రహ్మాజీరావు అధ్యక్షతన స్థానిక లూథరన్ హైస్కూలులో నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. కార్యదర్శి శ్రీ కె. విజయభాస్కరరావు ప్రవేశ పెట్టిన కృషిరిపోర్టు, ఆర్థిక నివేదిక చర్చానంతరం ఆమోదింపబడ్డాయి పిదప జిల్లాశాఖ ఉపాధ్యక్షులు శ్రీ బి. లచ్చారావు పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ కె. బ్రహ్మాజీరావు, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ వి. వెంకటరెడ్డి, బి. సద్గుణరావు, వి. రాజారావు: ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె.విజయభాస్కరరావు, కార్యదర్శులుగా, సర్వశ్రీ ఎ. వి. యస్. దాస్, జె. సూర్యారావు. యం. వి. యల్. యన్. ఆచార్యులు మరి 10 మంది కార్యవర్గ సభ్యులు 8 మంది జిల్లా కౌన్సిలర్లు ఎన్నికయ్యారు.

**కోరుకొండ సమితి :** 28-4-78న సమితి మీటింగు హాలులో జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ పి బి. ముత్తారావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. కార్యదర్శి శ్రీ జె. రంగారావు ప్రవేశ పెట్టిన నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. పిదప అధ్యక్షులుగా శ్రీ టి. వెంకట్రావు ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ కృష్ణమూర్తిరాజు, బి. జార్జిపాలు, శ్రీ జి.ప్రసాదరావు ప్రధాన కార్యదర్శులుగా శ్రీజె. రంగారావు, కార్యదర్శులుగా సర్వశ్రీ జి. వెంకటేశ్వరరావు, డి. సూర్యనారాయణ, జి. చిట్టెయ్య మరి 9మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**పి. గన్నవరం సమితి :** 14-4-78 న నాగుల్లంకలో శ్రీ కె. పళ్ళంరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి కె. వి. సత్యనారాయణమూర్తి ప్రవేశపెట్టిన నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. పిదప శ్రీ వి. సూర్యనారాయణ రాజు పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ జి. వేణునాథం, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ కె. రంగారావు, వి. వెంకటేశ్వర్లు, జె.వి. కృష్ణయ్య, కె. పళ్ళంరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. వి. సత్యనారాయణ మూర్తి, కార్యదర్శులుగా సర్వశ్రీ బి. వి. కృష్ణారావు, వి. ప్రకాశ రావు, పి. వి. నారాయణాచార్యులు, బి. బుచ్చిరాజు, మరి 10 మంది కార్యవర్గ సభ్యులు, 12 మంది జిల్లా కౌన్సిలర్లు ఎన్నికయ్యారు.

**ముమ్మిడివరం సమితి;** స్థానిక లక్ష్మిటాకీస్‌లో శ్రీ కె. గంగిశెట్టి అధ్యక్షతన 16-4-78 న నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ జి. శ్రీరామమూర్తి సమర్పించిన నివేదికలపై చర్చల్లో 19 మంది పాల్గొన్నారు. చర్చానంతరం అవి ఆమోదింపబడ్డాయి. జిల్లాశాఖ ఉపాధ్యక్షులు శ్రీ యం.యస్. రంగాచార్యులు, అమలాపురం సమితిశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ యం. నాగభూషణం సందేశాలిచ్చారు. పిదప యం.యస్. రంగాచార్యులు గారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ కె. గంగిశెట్టి, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ డి. సింహాద్రి డి. మాణిక్యం, కె. నరసింహమూర్తి, యస్. యస్. ఆర్.కె. మూర్తి, ప్రధానకార్యదర్శిగా శ్రీ జి. శ్రీరామమూర్తి కార్యదర్శులుగా సర్వశ్రీ జి. ఆంజనేయులు, యన్. ధర్మారావు, ఆర్. వీరాస్వామి, ఎ. శ్రీరామమూర్తి మరి 11 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**అమలాపురం సమితి :** స్థానిక ఎం ప్లా యీ స్ హోమ్‌లో శ్రీ వి.మాధవరావు అధ్యక్షతన 21-4-78 న సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు సందేశాలిచ్చారు. శ్రీ యం. నాగభూషణం సమర్పించిన కార్యదర్శి నివేదికను చర్చానంతరం ఆమోదింపబడింది. పిదప జిల్లా కార్యదర్శి శ్రీ జి. శ్రీరామమూర్తి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ వి. మాధవరావు, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీపి. వీరన్న, యన్.నరసింహులు,టి.వి.యల్. నారాయణ, బి. రంగనాయకులు, ప్రధానకార్యదర్శిగా శ్రీ యం.నాగభూషణం, కార్యదర్శులుగా సర్వశ్రీ కె. అప్పలస్వామి, కె.యల్. సుబ్రహ్మణ్యం, కె.వి.వి.ఎస్ ప్రసాద్‌చౌదరి, వి. సత్యనారాయణ మరి 13 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**అమలాపురం పట్టణశాఖ ;** స్థానిక జడ్.పి. గరల్స్ హైస్కూలులో శ్రీమతి లెనోర అధ్యక్షతన పట్టణ కౌన్సిల్ సమావేశం జరిగింది. శ్రీ కె. సాంబశివరావు, శ్రీ వి. సూర్యనారాయణ రాజు, శ్రీ జి. శ్రీరామమూర్తి, శ్రీ పి. కృష్ణశాస్త్రి సందేశాలిచ్చారు. శ్రీ జి. సోమేశ్వరరావు ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. శ్రీ కె. బ్రహ్మాజీరావు పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీమతి ఎ. లెనోర, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ వి. వెంకటేశ్వర్లు, పి.వి.యస్. రాజు, యం. జి. భానుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. సోమేశ్వరరావు, కార్యదర్శులుగా సర్వశ్రీ ఎ. ఉమామహేశ్వరరావు, వై. రామలక్ష్మి, ఆర్. లక్ష్మీదేవి మరి 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**సామర్లకోట సమితి :** 14-4-78న స్థానిక సత్రంలో శ్రీ ఐ. భాగయ్యశాస్త్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. శ్రీ పి. బి.

ముత్తారావు సందేశమిచ్చారు. శ్రీ జి. యు. భాస్కరరావు ప్రవేశ పెట్టిన నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. పిదప శ్రీ జి. శ్రీరామమూర్తి పర్యవేక్షణలో శ్రీ ఐ. భాగయ్యశాస్త్రి అధ్యక్షులుగా, శ్రీ వి.వి. సూర్యనారాయణరాజు, కె. కొండలరావు ఉపాధ్యక్షులుగా, శ్రీ జి. యు. భాస్కరరావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఎ. సూర్యారావు, శ్రీ ఆర్. సూర్యారావుగార్లు కార్యదర్శులుగా, మరి 7 గురు కార్యవర్గ సభ్యులుగా, 8 మంది జిల్లా కౌన్సిలర్లుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ డి. గోపాలకృష్ణమూర్తి భవన నిధికి రు. 58/- లు వాగ్దానం చేశారు.

**పెద్దాపురం శాఖ :** 2-4-78 న తూ. గో. జిల్లా పెద్దాపురం సమితి శాఖ నూతన కౌన్సిల్ విస్తృత సమావేశం కాండ్రకోటలో శ్రీ వి. వ్యాసమూర్తి అధ్యక్షతన జరిగింది. 100 మంది కార్యకర్తలు హాజరయ్యారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. డేవిడ్‌రాజు ప్రవేశపెట్టిన కృషిరిపోర్టు చర్చానంతరం ఆమోదింపబడింది. నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ వి. వ్యాసమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ వి. ప్రకాశరావు, శ్రీ కె. సూర్యనారాయణగార్లు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. డేవిడ్‌రాజు, కార్యదర్శులుగా శ్రీ డి. త్రిమూర్తులు శ్రీ యం. అప్పారావుగార్లు, మరి 9 మంది కార్యవర్గ సభ్యులు, 4 గురు జిల్లా కౌన్సిలర్లు ఎన్నికయ్యారు. ఎన్నికల్ని జిల్లాశాఖ ఉపాధ్యక్షులు శ్రీ బి. లచ్చారావు నిర్వహించారు. జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ పి. బి. ముత్తారావు, సామర్లకోట సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సూర్యారావుగార్లు సందేశాలిచ్చారు.

**ప. గో. జిల్లా, ఆకివీడు సమితి ;** 21-4-78న కాళ్ళకూరులో శ్రీ బి. రామారావు అధ్యక్షతన నూతన కౌన్సిల్ సమావేశం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. 80 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. శ్రీ కె. సూర్యనారాయణరాజు ప్రవేశ పెట్టిన నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు, ఉపాధ్యక్షులు శ్రీ పి. వి. సుబ్బరాజు, జిల్లాశాఖ ఉపాధ్యక్షులు శ్రీ బి. యస్. గోపాలం ఉద్యమ పురోగమనాన్ని వివరించి ఉత్తేజపరిచారు. పిదప శ్రీ యస్. యస్. యన్. శర్మ (జిల్లా ఉపాధ్యక్షులు) పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ యస్. ఆశీర్వాదం, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ బి. రామారావు, జి. అర్జునుడు, యం. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. రాఘవరాజు, కార్యదర్శులుగా సర్వశ్రీ కె. సూర్యనారాయణరాజు, ఎ. యస్. రాజస్వామి, కె. సుబ్రహ్మణ్యంగార్లు ఎన్నికయ్యారు.

ఎన్నికలనిధి పిలుపునీయగా అప్పటికప్పుడు రు. 105 లు వసూళ్ళు మరి రు. 25 ల వాగ్దానాలు వచ్చాయి.

ఆహ్వానసంఘం పక్షాన శ్రీ జి. రాఘవరాజు నూతన కౌన్సిలర్లకు ఆహ్వానం చెప్పగా శ్రీవై. వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు. శ్రీ జి. యన్. నరసింహారావు దేశభక్తిగేయం ఆలపించారు.

**భీమవరం పట్టణశాఖ :** 25-4-78 న శ్రీ టి. బాపనయ్యగారి అధ్యక్షతన సమావేశం జరిగింది. కె. నారాయణరావు, పి. వి. సుబ్బరాజుగార్లు రాష్ట్రసంఘం తరపున హాజరై సందేశాలిచ్చారు. జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఆర్. బోలిసెట్టి ఉద్యమాన్ని సమీక్షించారు. పిదప శ్రీ బి. యస్. గోపాలంగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ పి. యస్. సూర్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ జి. కె. కటాక్షమ్మ, యం. వెంకట్రామయ్య, కార్యదర్శులుగా సర్వశ్రీ మహ్మద్ జైనుల్ అబ్దీన్, టి. ప్రతాప్ సింగ్, పి.జి. సోమేశ్వరరావు మరి 5 గురు కార్యవర్గసభ్యులు, 10 మంది జిల్లాకౌన్సిలర్లు ఎన్నికయ్యారు.

సభలో తూర్పుతెలంగాణా శాసన మండలి ఎన్నికల నిధికి రు. 116/- లు సమర్పించారు.

**నక్కపల్లి సమితి ;** శ్రీ యం.వీరభద్రరావు అధ్యక్షతన సమితి నూతన కౌన్సిల్‌సమావేశం (విశాఖజిల్లా)పాయకరావుపేటలో 11-3-78న జరిగింది. అనేకమంది యువకార్యకర్తలు, అనుభవజ్ఞులు హాజరైఉత్సాహపూరితసందేశాలిచ్చిఅండదండలందివ్వడంఈకౌన్సిల్ ప్రత్యేకత. జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ కె వి. సుబ్బారావుగారి ప్రత్యేక కృషి ఫలితంగా సమితి సభ్యత్వం గత సంవత్సరంకంటే నాల్గురెట్లు పెరిగింది. సి.డి. రాబట్టుటలో యు.టి.యఫ్. కృషి సర్వత్రా ఆదర పాత్రమయింది.

శ్రీ సి. సాంబమూర్తి (జిల్లాశాఖ అధ్యక్షులు) పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ టి. రామమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ యం. వీరభద్రరావు, శ్రీ డి. సూర్యారావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె .వి. సుబ్బారావు, కార్యదర్శులుగా శ్రీయుతులు పి. భాస్కరరావు, డి. చంద్రరావు ఆడిటర్‌గా శ్రీ యం. వి. శాస్త్రి మరి 4 గురు జిల్లా కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు.

పాయకరావు పేట సెంటర్ శాఖకు అధ్యక్షులుగా శ్రీ జి. వెంకటరత్నం, కార్యదర్శిగా శ్రీ ఆర్. శిఖామణిగార్లు ఎన్నికయ్యారు.

సమితిశాఖ ఆర్థిక పరిపుష్టికి ప్రతినెలా రు. 5/-లు ఇస్తామని సర్వశ్రీ టి. రామమూర్తి, కె. వి. సుబ్బారావు, డి. చక్రరావు, పి. భాస్కరరావుగార్లు సభలో ప్రకటించారు. అలాగే శ్రీ జి. డేనియల్ రు. 50/- శ్రీ సి. హెచ్. నాగేశ్వరరావు రు. 30/-లు శ్రీ యం. వీరభద్రరావు రు. 25/- శ్రీ డి.నారాయణరావు రు.25/- శ్రీ ఎ. రాజయ్య రు. 25/- శ్రీ కె.వెంకయ్య రు. 25/- శ్రీ ఆర్. శిఖామణి రు. 25/- శ్రీ యం. పరదేశి రు. 15/- శ్రీ కె. దేముళ్ళు రు. 5/-లు సాంవత్సరిక విరాళాలు ప్రకటించారు. జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. బాబూరావు సమితి సంఘాన్ని ముందుకు తీసుకు పోతున్న కార్యకర్తలందరినీ అభినందించారు.

## సమన్వయ సమావేశాలు - రాయబారాలు

**అవనిగడ్డ సమితిశాఖ :** 9-4-78 న బి. డి. ఓ., యి. ఓ. (విద్య), యస్. డి. ఐ. గార్లతో సమన్వయ సమావేశం జరిగింది. యు.టి.యఫ్. పక్షాన శ్రీ కె. జగన్నాధరావు, శ్రీ యం. కృష్ణమూర్తి గార్లు హాజరై చర్చల్లో పాల్గొన్నారు.

ఉప్పెన సందర్భంగా కొట్టుకుపోయిన పాఠశాలలకు తగ్గిన పనిదినాలకు కాండొనేషన్ కొరకు ప్రయత్నిస్తున్నామని, అందరికి సకాలంలో ఇంక్రిమెంట్లు మంజూరు చేయగలమని, హెడ్మాష్టర్ల అలవెన్సులు జీతముతో కలిపి ఎ.డి.వి. ఫిక్స్‌చేయగలమని, సి.డి. ప్రొబేషన్ డిక్లరేషన్, శలవు మంజూరులకు చెందిన వ్యక్తిగత సమస్యల్ని త్వరలో పరిష్కరింపజేయగలమని మొత్తం 17 సమస్యలపై సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపి జవాబులిచ్చారు.

**కపిలేశ్వరపురం సమితిశాఖ ;** 30-3-78న అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. సంఘపక్షాన శ్రీ బి. యస్.

కాశీవిశ్వేశ్వరరావు, యం. సూర్యనారాయణ జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు అధ్వర్యాన పాల్గొని మొత్తం 30 సమస్యలపై మెమోరాండమిచ్చి చర్చించారు. ప్రతినెల చివరి తేదీన జీతాలు ఇప్పించాలని, ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని, సర్వీస్ ప్రొబేషన్, రెగ్యులరైజేషన్ పూర్తిచేయాలని, అదనపు అర్హతల గలవారికి అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని వివిధ సమస్యలు ఆ మెమోరాండంలో ఉన్నాయి.

**కర్నూలు సమితి ;** 3-4-78 న సమితి బి.డి.ఒ. గారి అధ్వర్యాన జరిగిన సమావేశంలో జిల్లా సంఘ అధక్షులు శ్రీ కె. కర్రెన్నగారు పాల్గొని పి.యఫ్. స్లిప్పులివ్వాలని, అదనపు విద్యార్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ఎన్యూమరేషన్ వర్క్ చేసినవారికి లీవు క్రెడిట్ చేయాలని మొత్తం 12 సమస్యలపై మెమోరాండమిచ్చి చర్చించారు. చర్చలకు అవకాశమిచ్చిన విధంగా ఈ విధంగా ఎప్పటికప్పుడు తరచు సమస్యలు చర్చించే అవకాశం కల్పించాలని కోరగా శ్రీ బి.డి.ఒ. దానికంగీకరించారు.

**పత్తికొండ సమితి :** కర్నూలుజిల్లా పత్తికొండ సమితి ఆఫీసులో 4-3-78 న సమన్వయ సమావేశం జరిగింది. యు.టి.యఫ్. సమితిశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. నరసప్ప దానికి హాజరై 1973 సమ్మెకాలపు సమస్య పరిష్కరించాలని, 68 పూర్వపు ఎరియర్స్ ఇప్పించాలని, మొత్తం 14 సమస్యల్ని అధికారుల దృష్టికితెచ్చి చర్చించారు. శ్రీ బి. డి. ఓ. వాటిని వెంటనే పరిష్కరింపగలమని హామీయిచ్చారు.

## పరిషత్ అధికారులతో విశాఖజిల్లాశాఖ సమావేశం

విశాఖజిల్లా పరిషత్ హాలులో 15-4-78 న అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. జిల్లాశాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పి.సాంబమూర్తి శ్రీ ఎ.బాబూరావు, ఉపాధ్యక్షులు శ్రీ హెచ్. అచ్యుతరామయ్య, కార్యదర్శులు శ్రీ కె.వి. సుబ్బారావు, శ్రీ బి.వి. సత్యనారాయణగార్లు ఇతర సంఘాల ప్రతినిధులతోపాటు చర్చల్లో పాల్గొన్నారు. ఇన్‌సర్వీస్ బి.యి.డి.లను వెంటనే అప్‌గ్రేడ్ చేయాలని, అక్రమ బదిలీలను సరిజేయాలని అధికారుల్నికోరటం జరిగింది. వాటిని త్వరలో పరిష్కరింపగలమని అధికారుల హామీ ఇచ్చారు.

**చిత్తూరు సమితిశాఖ :** సమితిశాఖ అధ్యక్షులు శ్రీకె. కృష్ణారెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ వి. గురుస్వామినాయుడు, కోశాధికారి శ్రీ పి. మునిరత్నంనాయుడు, కార్యదర్శులు శ్రీ కె.చిన్నప్పాచ్చారి, శ్రీ పి. బాలాజీ, కార్యవర్గసభ్యులు శ్రీ కె. వీరాస్వామిపిళ్లె, గోవర్ధన్, ఆర్. కేశవులు మందడి మొదలగు కార్యకర్తలు 1-4-78న శ్రీ కె. తిరుపాలు రాష్ట్రఫెడరేషన్ కార్యదర్శి, జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వర్లుగార్లతో కలసి చిత్తూరు మునిసిపల్ ఉపాధ్యాయ కేంద్రసమావేశమునకువెళ్లి ఐక్యఉపాధ్యాయఫెడరేషన్ ఆశయములను తెల్పి సంఘమందు సభ్యులుగా చేరాలని కోరటం జరిగింది. ఉపాధ్యాయులు తమ అభిప్రాయమును తెల్పి తప్పక త్వరలో సభ్యులుగా చేరగలమని చెప్పిరి.

తరువాత 13-2-78 "ధర్నా" యందు పాల్గొన్న చిత్తూరు సమితి ఉపాధ్యాయులకు బి. డి. ఓ. గారు సాగించుచున్న కక్ష సాగింపు చర్యలపై డి. ఇ. ఓ. గారితో చర్చించడమైనది. తరువాత బి.డి.ఓ. గారి చర్యలను ఉపసంహరించు కొనవలసిందిగా నేరుగా హెచ్చరించి పిమ్మట జిల్లా కలెక్టరు, జిల్లాపరిషత్ కార్యదర్శి, డిప్యూటి కార్యదర్శులతోను ఉమ్మడిగా చిత్తూరు జిల్లాపరిషత్ కార్యాలయమునందు "ధర్నా" విషయముపైనను వివిధ సమస్యలపైనను చర్చింపగా కలెక్టరుగారు తమకు ఉపాధ్యాయులపై ప్రత్యేకాభిమానము కలదని సానుభూతితో పరిశీలించి శీఘ్రముగా పరిష్కరింపగలననియు హామీయిచ్చిరి.

**తూ.గో. జిల్లా శాఖ :** జిల్లా కలెక్టర్ 29-3-78 న అమలాపురం వచ్చిన సందర్భాన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు టి.బి.లో కలుసుకొని 13-2-78 న కాకినాడలో ఉపాధ్యాయుల ధర్నా సందర్భంలో ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయవలసిందిగా కోరేరు. దానిపై త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, ఏప్రియల్ మొదటి వారంలో కాకినాడ వచ్చి తనతో చర్చింపమని చెప్పేరు. దానిప్రకారం 7-4-78 న ఉపాధ్యక్షులు శ్రీ జి. చిట్టెయ్యగారితో కలిసి అలస్యంగానైనా 58 మంది ఇన్‌సర్వీస్ (లెక్కలు, సైన్స్) బి. యిడి. లకు ప్రమోషన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెల్పారు. మిగిలిన వారికి కూడా త్వరలో ప్రమోషన్ ఇవ్వాలని, 75 నం. తాలూకు సెలక్షన్‌గ్రేడ్ పోస్టులు రిలీజ్‌చేయాలని బదిలీలు మొదలగు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు.

**భువనగిరి సమితిశాఖ :** నల్గొండ జిల్లా; భువనగిరి సమితిశాఖ కార్యవర్గం 19-3-78 న శ్రీ జి. సీతారాంరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై సమితి టీచర్లకుచెందిన వివిధ సమస్యలపై తీర్మానాలు చేసింది. ఆ సమస్యలపై 23-3-78 న సమితి అధికారులతో రాయబారాలు జరిపింది. బి. డి. ఓ. గారు లేనందున వాటిని మేనేజర్‌గారికిచ్చి చర్చించటం జరిగింది. అప్‌గ్రెడేషన్ సందర్భంలో అక్రమ బదిలీలను నివారించాలని, డెప్యుటేషన్స్ మొత్తం రద్దు చేయాలని, యస్.ఆర్.లు సక్రమంగా నిర్వహించాలని మొత్తం 6 సమస్యలపై మెమోరాండం ఇచ్చి చర్చించగా వారు అనుకూల సమాధానాలిచ్చి సమరసభావాన్ని ప్రదర్శించారు.

**పి. గన్నవరం సమితి :** 18-4-78 న సమితి స్పెషల్ ఆఫీసర్‌గారిని కలిసి కొన్నితక్షణ సమస్యలు వారిదృష్టికి తీసుకురాబడినవి. శ్రీ ఎ. వెంకటస్వామి, శ్రీ వి. సూర్యనారాయణ రాజు, సమితిఅధ్యక్ష కార్యదర్శులు రాయబారవర్గంలో పాల్గొన్నారు. మెమొరాండంలోని 12 సమస్యలు న్యాయసమ్మతమైనవేనని, వాటిని సత్వరం పరిష్కరింపజేయగలనని స్పెషల్ ఆఫీసర్‌గారు హామీ యిచ్చారు.

**పాలకొల్లు పట్టణశాఖ ;** 1-4-78 న పట్టణ యు.టి.యఫ్. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. ఎ. ఫిలిప్, జి. యస్. ప్రసాదరావు, సెంటర్‌క్లాస్ కార్యదర్శి శ్రీ కె. మాణిక్యశర్మ మునిసిపల్ కమీషనర్ (స్పెషల్ ఆఫీసరు) గార్ని కలిసి వివిధ సమస్యలపై మెమొరాండమిచ్చి చర్చించారు. పండుగ అడ్వాన్సులు మంజూరుచేయాలని, రిటైర్ వేకెన్సీలు నింపాలని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయుల్ని క్రమబద్ధంగా నియమించాలని, స్టేషనరీ, ఇతర ఫారాలు సకాలంలో సరఫరా చేయాలని వివిధ

సమస్యల్ని చర్చించగా వాటిని తప్పక పరిష్కరింపగలవని కమీషనర్‌గారు తెలిపేరు.

## జయప్రదమైన వింజమూరు సమితి ధర్నా

నెల్లూరుజిల్లా, వింజమూరుసమితి యు.టి.యఫ్.శాఖ చిరకాల అపరిష్కృత సమస్యలపై సమితి అధికారులకు ప్రత్యక్ష చర్యకు నోటీసుఇచ్చి, ఎట్టి జవాబురానందున 5-4-78 న సమితి ఆఫీసు ఎదుట జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ యం.పోతురాజు అధ్వర్యాన ధర్నా ప్రారంభింపబడింది. కొన్నివిచ్ఛిన్న శక్తులు కుంటికాళ్ళు అడ్డం పెట్టినా ఆశించిన దానికంటె అధిక సంఖ్యాకులు ధర్నాలో పాల్గొన్నారు. ధర్నా ప్రారంభంకాగానే ఆ సంగతిజిల్లా కలెక్టర్, జడ్.పి. శక్రటరీ, డి.యి.ఓ. రాష్ట్ర యు.టి.యఫ్. శక్రటరీగార్లకు టెలిగ్రాం ద్వారా తెల్పబడింది.

సమితిశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీయం. సుబ్బారావు, శ్రీ జి.యం.జార్జిగార్లు సమస్యల తీవ్రతనువివరించి సంఘటిత శక్తితో ఎదుర్కొనవలసిన అవసరాన్ని తెల్పారు. సాయంత్రం జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ టి.కొండాచారి, కార్యదర్శి శ్రీ జి. వెంకటేశ్వర్లు హాజరై సందేశాలిచ్చారు.

రాత్రి ఒంటిగంటకు బి.డి.ఓ. గారు వచ్చి సంఘ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. పరిష్కారం కుదరనందున 6-4-78 కూడా ధర్నా కొనసాగిస్తూ ఆ విషయం టెలిగ్రాముల ద్వారా అధికారులకు తెల్పారు.

ఆ సాయంత్రం అర్.డి.ఓ., జడ్.పి. శక్రటరీ, పరిషత్ విద్యాశాఖాధికార్లు హాజరై సంఘ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. సి.డి. సొమ్ము 3 నుండి 5 వాయిదాలు ఆ మరుదినమే చెల్లించుటకు, రెండవ వాయిదా డ్రాఫ్ట్ పోయినందున డూప్లికేట్ తెప్పించి వెంటనే చెల్లించుటకు, మిగిలిన సమస్యల్ని ఏప్రియల్ 25 కి పరిష్కరించుటకు అంగీకరించారు. ధర్నా శిబిరాన్ని దర్శించి సత్యాగ్రహులకు తేనీరు ఇచ్చి ధర్నా విరమింపజేశారు. ధర్నాలో 50 మంది పాల్గొన్నారు. వారిలో పదిమంది ఉపాధ్యాయినులున్నారు. ప్రతినెల సంఘ ప్రతినిధులతో సమన్వయ సమావేశం జరపవలసిందిగా స్పెషల్ ఆఫీసర్‌గారు బి. డి. ఓ. గార్ని ఆదేశించారు.

## రంగంపేట సమితిలో ధర్నా

సమితి ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు యు. టి. యఫ్. పక్షాన 15 సమస్యలతో కూడిన జాబితాను 24-3-78 న స్పెషల్ ఆఫీసర్‌గార్కి ఇచ్చారు. వాటిని 14-4-78 లోగా పరిష్కరింపనిచో 15-4-78 న సమితి ఆఫీసుముందు ధర్నా చేయబడునని తెలియబరిచారు. ఎట్టిజవాబు లేకపోవుటచే 15-4-78న 50 మంది టీచర్లు ధర్నా చేశారు. శిబిరాన్ని ప్రారంభిస్తూ జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ పి.బి.ముత్తారావు సమితి అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఖండించారు. సమస్యా పరిష్కారానికి ఇంకా సంఘటిత పోరాటశక్తి చూపాలని ఉద్బోధించారు. పిదప సమితి సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ డి. కామేశ్వరరావు, ఎస్. రామకృష్ణారావు, సామర్లకోట సమితి సంఘాధ్యక్షులు శ్రీ ఐ. భాగయ్య శాస్త్రి సత్యాగ్రహుల నుద్దేశించి ప్రసంగించారు.

## అమలాపురం సమితిలో ఆందోళన వాయిదా

సమితిలో పేరుకొనిఉన్న అపరిష్కృతసమస్యలపై ప్రత్యక్ష చర్య నోటీసు ఇవ్వగా స్పెషల్ ఆఫీసరుగారు మేనేజిమెంటుతో సంఘ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. యు.టి.యఫ్. పక్షాన శ్రీ వెంకటస్వామి, వి. మాధవరావు, యం. నాగభూషణం చర్చల్లో పాల్గొన్నారు.

మేనేజి అడ్వాన్సులు ఇచ్చే విషయం తప్పక పరిశీలిస్తామని, 50 శాతం డి. ఏ. లెఖ్ఖలు ఉపాధ్యాయులకు అందిస్తామని, సి. డి. కుటుంబ సంక్షేమ పథకం సొమ్ము రిటైర్డ్ ఉపాధ్యాయులకు చెల్లిస్తామని, అన్ని సమస్యలు త్వరలో పరిష్కరించే చర్యలు తీసుకొంటామన హామీ యిచ్చారు. దానిపై 25-4-78 నుండి తలపెట్టిన ధర్నా కార్యక్రమం వాయిదా వేయబడింది. ఎప్పుడు ఏసమస్యఉన్నా తనకు తెల్పవలసిందిగాను, అవినీతి అక్రమాలు పూర్తివివరాలతో తనకిస్తే చర్య గైకొనగలనని శ్రీ స్పెషల్ ఆఫీసర్ హామీ యిచ్చారు.

## టీచర్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీద్వారా అప్పుల మంజూరు కృషి

శ్రీ డి. సుబ్బారావు (అధ్యక్షులు) శ్రీ కె. కర్రెన్న (కార్యదర్శి) శ్రీ యస్. అబ్దుల్‌గని, శ్రీ యస్. డి. జి. వేదనాయకం, శ్రీ యస్. రామిరెడ్డిగార్లు డైరెక్టర్లుగాగల పాలకవర్గ నాయకత్వాన కర్నూలు సమితి టీచర్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్థాపింపబడి మార్చినెలలో సమితి ఉపాధ్యాయులకు రు. 82,500 లు అప్పు మంజూరు చేయించి, ఒక్కొక్కరికి రు. 1500/- ఇప్పించటం జరిగింది.

## ఉయ్యూరు సమితి టీచర్స్ కోఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికల తతంగం

23-4-78న సదరు బ్యాంకు ఎన్నికలలో పాల్గొనుటకు ఆహ్వానాలకు పురస్కరించుకొని టీచర్లు రావటం జరిగింది. నోటీసులలో 7గురు డైరెక్టర్‌లను ఎన్నుకోవాలని తెలియజేసి తీరా 9 మందిని ఎన్నుకోవాలని ఎన్నికల ఆఫీసరు శ్రీ ఎ. రంగారావు ప్రకటించారు. అంతేగాక సమితినుండి బదిలీ అయ్యారనే నెపంతో ముగ్గురుటీచర్లకు ఓటింగులో పాల్గొనే హక్కులేకుండా చేశారు. యు.టి.యఫ్ సభ్యులు ఆ విషయాల్ని వ్రాతపూర్వకంగా ఇవ్వమని కోరగా నిరాకరించటం జరిగింది. అందువలన యు.టి.యఫ్ సభ్యులు వాకౌట్ చేసి సదరు విషయాల్ని టెలిగ్రాం ద్వారా డి.ఆర్.ఓ నూజివీడుగారికి తెలియపరిచారు. ఇట్టి అక్రమ చర్యల్ని అరికట్టాలని, తిరిగి రహస్య ఓటింగ్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని సమితి యు.టి.యఫ్. శాఖ డిమేండ్ చేస్తున్నది.

## ఎలక్ట్రిసిటీ డిప్లొమా ఇంజనీర్ల కోర్కెల్ని నెరవేర్చాలి!

రిలే నిరాహార దీక్షలు పూనిన ఎలక్ట్రిసిటీ డిప్లొమా ఇంజనీర్ల కోర్కెల్ని వెంటనే నెరవేర్చాలని హైదరాబాద్ నగర యు.టి.యఫ్ శాఖ ప్రధానకార్యదర్శి శ్రీ టి. పుల్లారావు, యు.టి.యఫ్ కార్యదర్శి శ్రీ యం, నరహరి 13-4-78 న ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరేరు.

# విజయవాడ హిందూ హైస్కూళ్ళ మేనేజిమెంటు గోబెల్స్ ప్రచారం

దయ్యాలు వేదాలు వల్లించినట్లు యస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూళ్ళ కమిటీ పేరుతో 14-8-78 న ఒక అభూత కల్పనల, అసత్య ప్రచారాల కరపత్రం వెలువడింది. దానిలో నిజానిజాల్ని తేటతెల్లం చేయాలనే సంకల్పంతో పట్టణప్రజలకు, తలిదండ్రులకు, విద్యాభిమానులకు, విద్యార్థులకు రాష్ట్రంలోని వివిధ యు.టి.యఫ్. శాఖలకు ఈక్రింది వివరాలు అందిస్తున్నాం.

సంప్రదింపులూ, రాయబారాలూ, విజ్ఞప్తులూ విఫలమై గత్యంతరం లేనిపరిస్థితిలో సదరు హైస్కూళ్ళ టీచర్ల సమస్యలపై పట్టణ యు.టి.యఫ్. శాఖ ఆధ్వర్యాన మేనేజిమెంటుకు 23-1-78న నోటీసుఇచ్చి 17 రోజుల తర్వాత 9-2-78 నుండి దశలవారీ ఆందోళన కార్యక్రమం కొనసాగించటం జరిగింది.

అమరణ నిరాహారదీక్ష ఆరవరోజులో ప్రవేశించగా విద్యార్థులు రంగంలోకిదిగడంతో పరిస్థితితీవ్రతరమైంది. రాష్ట్రవ్యాప్తంగా యు. టి. యఫ్. శాఖలు టెలిగ్రాములు, విజ్ఞప్తులు పంపాయి. ఫలితంగా కలెక్టరుగారి జోక్యంతో డి.ఇ.ఓ. మేజిస్ట్రేటు హవరుతో తహశీల్దారుగార్లు మధ్యవర్తులుగా వచ్చి 17-2-78 న నాలుగైదు గంటలు ఉభయుల్తో చర్చించి ఒడంబడిక కుదర్చటం జరిగింది. అసలుఒడంబడికేలేదని కమిటీవారు ప్రస్తుతం తమ కరపత్రంద్వారా గోబెల్స్ ప్రచారానికి దిగేరు.

అధికారుల ఎదుట "అంతా మీఇష్టం. మీరేది చెప్తే అది వింటాం, చేస్తాం" అని చేతులెత్తి దణ్ణాలు పెట్టిన కమిటీ కార్యదర్శి శ్రీ శ్రీరాం సీతాపతిరావు, పోరాట ఉధృతాన్ని చూసి ఇల్లు వదలి పారిపోయిన కమిటీ ప్రెసిడెంట్ శ్రీ భీమయ్య స్థానంలో ఇన్‌ఛార్జి ప్రెసిడెంట్‌గా వ్యవహరించిన శ్రీ కొప్పురావూరి సత్యనారాయణ సమస్యా పరిష్కారానికి సుముఖత వ్యక్తం చేయలేదా? అప్పుడక్కడున్న పెద్దలందరు దానికి సాక్షులుగాలేరా? అవన్నీ ఆపదమొక్కులేనా ? దొంగనాటకాలేనా ?

ప్రతి సమస్యపైనా కూలంకషంగా చర్చించి అప్పుడు తహశీల్దారుగారి ఎదుట డి.ఇ.ఓ.గారు పరిష్కార మార్గాలు స్పష్టపరచలేదా? దాని కనుగుణంగా శ్రీమతి ఆర్. కోటేశ్వరమ్మగారి సమస్యపై డి.ఇ.ఓ తామై డికేట్ చేసి లెటరు సిద్ధం చేయించలేదా?దానిని మేనేజ్‌మెంట్ ఒప్పుకోలేదా?

మేనేజ్‌మెంటు వైఖరి అనుభవ పూర్వకమైనదిగాన, లిఖిత పూర్వక ఒడంబడిక కావాలని యాక్షన్‌కమిటీ డిమాండ్ చేయలేదా? "వీరిప్పుడు ఒప్పుకుంటారు. తరువాత తప్పుకుంటారు" అని అధికారుల ఎదుట స్పష్టం చేయలేదా ? కాని జోక్యంచేసికొన్న కలెక్టరుగారిపై, ఒడంబడిక కుదిర్చిన అధికారులపై గౌరవభావంతో మేము ఆ పట్టుదలను సడలించలేదా ? ఇదంతా జరిగిన తర్వాత అధికారులు శిబిరం దగ్గరకువచ్చి ఒడంబడిక వివరించి చెప్పిన తర్వాత నిరసన దీక్ష విరమింపబడలేదా ?

ఇన్నినిజాల్ని దాచిపెట్టి ఒడంబడికే జరగలేదనీ, ఆరురోజుల తర్వాత శిబిరాన్ని తామంతట తామే ఎత్తివేసుకున్నారనీ ప్రచారం చేయటం ఒకఅబద్ధాన్ని పదిసార్లు ప్రచారంచేస్తే నిజమౌతుందన్న గోబెల్స్‌ను వీరుఆదర్శంగా పెట్టుకున్నట్లున్నది. చరిత్రలో గోబెల్స్ వర్గానికి ఏ గతిపట్టిందో వీరికి తెలియకపోదు. పచ్చి అబద్ధాలతో కరపత్రంవేసి ప్రజలకళ్ళుగప్పాలని ప్రయత్నించటం వారినైజాన్ని, చాటుకోవటంగాదా ? మొత్తం కుదిరిన ఒప్పందం, డి.ఇ.ఓ. తహశీల్దారుగార్ల సంతకాలతో జిల్లాకలెక్టరుగారి యొద్దలేదా? ఆగోబెల్స్ కరపత్రంలోకూడా మేము డిమాండు చేసిన కోర్కెలను కొన్నిటిని నెరవేర్చినట్లు, కొన్నిటిని తీర్చనున్నట్లు వ్రాసుకోవడం గుమ్మడికాయ దొంగ భుజాలు తడుముకున్నట్లు గోచరించటంలేదా ?

నిద్రపోయేవాళ్ళను మేల్కొల్పవచ్చు.
నిద్ర నటించేవాళ్ళను మేల్కొల్పటం కష్టం.

అయితే నీతి నిజాయితీలు ఆధారంగా ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలన్నీ సంఘటిత శక్తితో ఉద్యమం సాధించి తీరుతుందనీ — దానికి సోదరోపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు, తలిదండ్రులు సహకరించి సదరు పాఠశాలల్లోని ప్రశాంత పరిస్థితుల్ని కాపాడవలసిందిగా పట్టణ యు. టి. యఫ్. శాఖ విజ్ఞప్తి చేస్తున్నది.

★

# పెందుర్తి సమితిలో యు.టి.యఫ్.యెడ అపారాదరణ

విశాఖజిల్లా పెందుర్తి సమితిలో యు.టి.యఫ్. విస్తరణ శరవేగంతో సాగుతున్నది. దీనికి ప్రతీకగా గతనెలలో గాజువాక సెంటర్ శక్రటరీ ఎన్నికలో యు టి యఫ్ బలపరిచిన శ్రీ యస్. అప్పారావు ఎ పి టి యఫ్ అభ్యర్థిపై 10 ఓట్ల మెజారిటీతో గెల్చారు. 50 మందితో ప్రారంభమైన సభ్యత్వం ఈ సంవత్సరం 200కు చేరుకొన్నది. ఆ ఉత్సాహంతోనే సమితి నూతన కౌన్సిల్ గాజువాక సమీపానగల కణితిలో జరపటం జరిగింది. 60 మంది ఆ సమావేశానికి హాజరయ్యారు. మహిళా టీచర్లు ఉద్యమచర్చల్లోనే గాక వంటవార్పులలో వలంటీర్లుగా తోడ్పడ్డారు.

కోట సమితి శాఖ : 21-3-78 న నెల్లూరుజిల్లా, కోట సమితిశాఖ సర్వసభ్య సమావేశం శ్రీ కె. ఆదిశేషారెడ్డిగారి అధ్యక్షతన వాకాడులో జరిగింది. ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. తిరుపాలు, శ్రీ మైనేని సమావేశంలో పాల్గొన్నారు. కార్యదర్శి నివేదిక సమర్పించిన పిదప శ్రీ బి. దేవశిఖామణి. శ్రీ బి. సుబ్బరామయ్య, శ్రీ జి. ప్రభాకర్, శ్రీ ప్రభుదాస్, శ్రీ సి. హెచ్. విశ్వనాథంగార్లు వివిధ సమస్యలపై మాట్లాడేరు.

పిదప శ్రీ కె. తిరుపాలు సంఘాన్ని పటిష్టవంతంగా రూపొందించుకోవల్సిన అవసరాన్ని, సంఘంద్వారా సాధించుకొన్న విజయాన్ని వివరించారు. తరువాత శ్రీ మైనేని మాట్లాడుతూ యు. టి. యఫ్. ఐక్యోద్యమంగా ఎలా వర్థిల్లుతున్నదో వివరించి విద్య రాష్ట్ర జాబితాలోనే ఉండాలని, రాష్ట్రాలకు అధిక అధికారాలు కావాలనే ప్రజాభీష్టంతో గొంతు కలపాలనీ, వివిధ ఉదాహరణలతో తేటతెల్లం చేశారు. సమితిశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ షేక్‌సాజ్జాన్ సమితి సభ్యత్వం 400 నుండి 500 కు పెంచగలమని అలాగే 100 పత్రికల్ని 150 చేయగలమని ఆత్మవిశ్వాసాన్ని వెల్లడించారు. శ్రీ కె. సుందరరామయ్యగారి అధివందనలతో సమావేశం జయప్రదంగా ముగిసింది.

# ప్రభుత్వ ఉత్తర్వులు

( వర్కు-లోడ్‌తో నిమిత్తం లేకుండా అప్‌గ్రేడ్స్ )

## GOVERNMENT OF ANDHRA PRADESH

Education (H) Department

Memorandum No. 2264-H1/77/8, Dt. 23-3-'78

Sub :— Elementary Education – Upgrading of Secondary grade posts as B. Ed., Assistants – Promotion of in service Secondary grade Teachers–Certain clarification Issued.

Ref :- From the DSE, Letter Rc. No. 2289/BII-3175, Dt. 17-3-1978.

The point raised by the Director of School Education in his letter cited is clarified below:-

The proposal to upgrade the posts of Secondary grade teachers as B. Ed. Assistants was considered by the Government as it was represented that there were no promotional chances to the Secondary grade teachers who have acquired the higher qualification of B. A. B. Ed., and working in the Secondary grade posts for want of vacancies, and orders were accordingly issued in G.O. Ms No 629, Education dated 14-6-77 and G.O Ms No.886, Education dated 25-8-77, for upgrading the Secondary grade posts as B.Ed. Assistants. This facility was given to those Secondary grade assistants, who have acquired the B A.B.Ed. qualifications as on 21-1-76 and who are working as Secondary Grade teachers for want of vacancy and this concession was given to them as personal without creating new posts of B. Eds. That means the incumbants of the posts will be treated as B Eds. working in the same post of Secondary Grade, till such time they retire or vacate the posts otherwise. To be more clear, when there is work for the Secondary grade Assistant, it amounts that the incumbant who is upgraded as B. Ed. Assistant in the same post, is also having sufficient work With the above intention, the Government have issued orders, for the upgrading of the Secondary grade posts, as B.Ed Assistants in the G.Os.mentioned above.

In view of the above position, the Director of School Education is requested to take necessary further action in the matter.

D M de Rebello,
Joint Secretary to Government

---

(గ్రాట్యుటీనుండి రెండునెలల జీతం మినహాయింపు రద్దు)

## GOVERNMENT OF ANDHRA PRADESH

Abstract

Family-Pension–Discontinuance of deduction of two months emoluments from the Retirement Gratuity under Rule 10 of Andhra Pradesh Government Servants (Family Pension) Rules 1964–Orders Issued

Finance & Planning (Fin. Wing Pen I) Department

Dated 3-12-77

Reading the following :

Government of India, Ministry of Finance, Department of Expenditure, Office Memo No. F1 (14) FV (B)/76, Dt. 22-9-1977.

ORDER :

According to Rule 10 of the Andhra Pradesh Government Servants (Family pension) Rules, 1964 in the case of Government servant governed by these rules retirements gratuity payable under Rule 4 of the Andhra Pradesh Liberalised Pension Rules, 1961, on retirement or to his family on his demise, as the case may be, is reduced by an amount equal to two months emoluments not exceeding Rs. 36000. The Government of India in their Office Memorandum read above have issued orders dispensing with this deducation.

2. After careful consideration, Government have decided to adopt the Government of India's orders in respect of their employees Accordingly Government hereby order that.

i) Deduction of two months emoluments from the retirement gratuity payable under Rule 4 of the Andhra Pradesh Liberalised Pension Rules 1961, in terms of Rule 10 of the Andhra Pradesh Government servants (Family Pension) Rules 1964, shall not be effected in respect of the employees to whom these rules apply, and

ii) These orders shall take effect from 31-10-77 and shall apply to the Government servants who retire/retired or die/died on and after that date.

3. The relevant provisions of the Andhra Pradesh Government servants (Family Pension) Rules 1964 shall be deemed to have been modified to the extent of these orders.

4 Necessary amendments to the relevant rules shall be issued in due course.

(by order and in the name of the Governor of Andhra Pradesh)

B. P. R. Vithal,
Secretary to Government.

(డెప్యుటేషన్‌పై పనిచేయువారికి అలవెన్సులు వర్తింపు)

## GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT.

Foreign Services – Terms of deputation of Government Servants Foreign Service – Amendment Issued.

Finance and Planning (Fin. Wing Fr.II) Department G O, Ms. No 333 Date 26-9-1977

Read the following :

Sub : G. O. Ms. No 204, Finance and Planning. (Fin Wing FR, II) Department dated 21-5-1976

ORDER :

The following amendment is issued to G. O. Ms No 204, Finance and Planning (Fin. Wing. FR II) Department, dated 21-5 1976.

Amendment – II

For the existing para 2 (ii) (i) substitute the following :

'Dearness Allowance and other allowances at the rates applicable to the place of duty in Foreign Service admissible to State Govt. Servants'.

This amendment shall come into force from the date of issue of the order and shall also be applicable to Government Servants who are already on deputation, from the date of issue of the order.

(By Order and in the name of the Governor of Andhra Pradesh)

R. Rajamani,
Ex-Officio Secretary to government.

—: o :—

(జూనియర్ లెక్చరర్లకు 50% మార్కులు కొనసాగింపు)

Government of Andhra Pradesh

Abstract

College-Affiliated Degree and Post Graduated Colleges (Government and Private) Revised Pay Scales 1976 - Prescription of qualification for recruitment of teaching staff - Reg.

Education (M1) Department

G. O. Ms. No. 477 Dated the 28th March, 1978

Read the following :

1) Government Memo No. 2142-M1/77-1, Edn. dt. 17-10-1977.
2) From the D. H. E. Lrs. Rc. No. 5063/CI-1/77 dt. 24-10-1977 and 1-12-1977.
3) Govt. Memo No. 4235-M1/77-1, Edn. dt. 20-1-1978.
4) From the D, H. E. Lrs. Rc. No. 5063/ICI-1/77, dt. 2-2-1978 and 13-1-1978.

ORDER:

In the Government Memorandum first cited orders were issued to the effect that the Principals and Junior Lecturers to be recruited for Government and Private Junior Colleges in future, should possess the qualifications prescribed for Degree College Lecturers i. e. a consistently good acadamic record with first and second class (B) i. e, 55% and above at the Master Degree and an M. Phil Degree or a recognised Degree beyond the Master level or a published work indicating the capacity of a candidate for independent Research work.

2) In his letter second cited the Director of Higher Education has pointed out that as per the Adhoc Rules issued in G. O. Ms. No. 939, Education, dated 19-9-1973, the qualification prescribed for recruitment to the posts of Junior Lecturers in Government Junior Colleges should be filled in from the category of School Assistants who aspire for promotion to the category of Junior Lecturers secure below 55% of marks and thereby they would become ineligible for recruitment as Junior Lecturers by promotion, the Director of Higher Education while pointing out many difficulties in implementing the above orders has also stated that it would be difficult for the Department to satisfy the 50% promotion quota.

3) Government after careful consideration and in supercession of the Instructions issued in the Government Memorandum first cited hereby direct that the status quoante be restored as a Post Graduate Degree with II Class with not less than 50% of marks is enough for handling Intermediate classes in Junior Colleges and in view of the qualifications prescribed for erstwhile Multipurpose and Higher Secondary Schools in the post. But, while selecting, candidates who secure higher percentage of marks in the Post Graduate Degree will be given preference for recruitment to the Posts of Junior Lecturers in Junior Colleges,

(By Order and in the name of the Government of Andhra Pradesh)

K. H. Ahmed,
Secretary to Government

—: o :—

(డి. ఇ. ఓ. వేరుగా జీతాలు చెల్లించు ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల శెలవు ఇంక్రిమెంట్లు మంజూరుపై వివరణ)

Government of Andhra Pradesh

Education (G) Department

Memo No. 184-Gl/78-3 Edn, Dated 26-4-1978

Sub :- Secondary Education - Aided - Leave and increments to the teaching and non-teaching staff of secondary schools which are under system of direct payment of salaries to staff- Sanction by the District Educational Officers- Orders - Issued.

Ref :- 1. Govt. Memo No. 6507/H1/76-2, Edn. dated 13-10-1977.
2. From the Director of School Education, (A. P.) Hyderabad, Rc. No, 2175/D2/77 dated 3-2-1978.

In the circumstances stated by the Director of School Education (A. P.) Hyderabad in his letter second cited, Government authorise the District Educational Officers concerned to sanction leave and annual increments to the teachers of the Aided secondary schools which are under direct payment of salaries to the staff.

This Memo issues with the concurrence of Finance & Planning Department vide their U. O. No. 953/940/EE/78-1 dated 25-4-1978.

M. Babanna,
Deputy Secretary to Government.

—: o :—

(ఉపాధ్యాయ పదవి నియామకమునకు 30 ఏండ్ల నిబంధన తొలగింపు)

Government of Andhra Pradesh

Abstract

Education - Maximum age for direct recruitment to various posts of teachers in schools under Zilla Parishads, Panchayat Samithis, Municipal Councils and Private Managements - Prescribed Orders Cancelled.

Education (G) Department

G. O. Ms. No. 494, Dated 31-3-1978

Read the following :

1. G. O. Ms. No. 1089 Education dated 23-11-1977.

ORDER:

G. O. Ms. No. 1089 Education dated 23-11-1977 is hereby cancelled.

(By Order and in the name of the Governor of Andhra Pradesh)

D. M. De. Rebello,
Joint Secretary to Government

—: o :—

(స్కూలు కండక్ట్రెస్‌లకు నూతన వేతనములు అమలు)

Government of Andhra Pradesh
Education (H) Department
Memorandum No. 1926-H1/77-3, dt. 31-1-78.

Sub :- Establishment - Elementary Education Conductresses in ordinary and Special Schools - Eligibility for remuneration Clarification - Issued.

Ref :- From the DSE, Lr. No. 2807-B2-4/76, dt. 3—5—77.

The Director of School Education is informed that the Conductresses paid from contingencies who were appointed prior to the iss e of orders in Govt. Memo No. 6138-H1/68-21, dated 18-1-74 and continued after are eligible for the D. A. merged remuneration sanctioned in G. O. Ms. No. 190, Finance & Planning dt. 31—7—75 and G. O. Ms. No. 398, Finance & Planning dt. 13—9—76 since they are also menials paid from contingencies.

This issue with the concurrence of Finance & Planning Department vide U. O. No. 96 P. C. 1/78 dt. 30—1—78.

D. M. De. Rebello,
Joint Secretary to Government.

—: o :—

[ప్రత్యేకాంధ్ర సమ్మె కాలం గురించి వివరణ ఉత్తర్వు]

Government of Andhra Pradesh
Education (H) Department
Memorandum No. 2152/H1/77-2

Sub :- School Education Separate Andhra Agitation 1973 Strike by teachers in Andhra Area - Permission to work during summar vacation of 1977 -78 to set off the strike period Orders Issued

Ref :- 1. G. O. Ms. No. 605 Education dt. 23-5-75.
2. From the DSE., Lr. Rc. No. 5560/E3/72 dt. 23 - 5—77.

In the G. O. read above, Government permitted the teachers to work during summer vacation of 1974—75 to enable them to get the "leave not due" sanctioned to strike period of 1973, set off.

2. Representations have been received by Government stating that this facality could not be availed by large number of teachers as the orders were not received by the managements sufficiently and that therefore the facility may be extended for the summer vacations in futur.

3. Government after careful consideration, agree that the facility given in the G. O. read above may be availed of by the teachers who have not availed it so far, during the summer vacation of 1977—78.

4. This issues with the concurrence of Finance & Planning Department vide U. G. No. 194074 E/1873/ FRI dt. 10—1—78.

D. M. De Rebello,
Joint Secretary to Government

—: o :—

(బ్రాంచి పోస్టు మాస్టర్లుగా ఉపాధ్యాయులు మూడు సంవత్సరాలవరకు కొనసాగింపు ఉత్తర్వులు)

Government of Andhra Pradesh
Abstract

Establishment — Education — Teacners working in Panchayati Samithis and Zilla Parishads—Transfer of teachers who are holding the posts of Branch Post Masters — Retention at their places of working Orders Issued.

Panchayaty Raj (Estt. IX) Department
G. O. Ms. No. 444 Dated 21—4—1978

Read the following :

1) Govt. Memo No. 3704/Estt. III/76-1, PR Dept. dt. 28—7—76.
2) From the Divisional Secretary, All India Postal Employees Union Class III including F. D. Prakasam Divisional Branch, Ongole representation dt. Nil.

ORDER:

In the reference first read above orders were issued to continue the teacher- Branch Post Masters at the place of their working for a period of 2 years (ie.) upto 1977—78.

In his representation second read above, the Divisional Secretary, All India Postal Employees Union, Class III, Prakasam Division Branch has represented that if the teachers who are holding the posts of Branch Post Masters are transferred, they would be put to hardship as they are getting additional monetary benefit as Branch Post Masters. Such of the teachers who had 15 to 25 years of service to their credit would loose their service without gratuity etc. Normally the teachers retire on attaining the age of superannuation (ie) at the age of 55 years. But teachers cum-Branch Post Masters can continue to work as Branch Post Masters till they attain the age of 65 years. He has therefore requested to issue orders to all the Panchayat Samithis and Zilla Parishads not to transfer the teachers who are functioning as Branch Post Masters.

The Government after careful consideration, accept the proposal and issue the orders subject to the following conditions.

1) The teachers who are going to be appointed as Branch Post Masters should invariably obtain prior permission of the Panchayat Samithi or the Zilla Parishad as the case may be.
2) The Padchayat Samithi / Zilla Parishad can accord permission to the teacher for being appointed as Branch Post Master without detriment to the regular teaching profession.
3) The teacher cum Branch Post Master may be transferred, if there are serious allegations against him such as derilection of regular duty as teacher etc. or on administrative grounds under the general principles as already laid down. The only thing will be the successor teacher can perform the same functions of his predicessor as Branch Post Master.
4) If the postal authorities appoint a teacher as Branch Post Master without prior permission of either the Panchayat Samithi or Zilla Parishad, as the case may be, the management shall not implement the said orders.
5) The teachers who are already working as Branch Post Masters should also obtain permission for working as Branch Post Master if they have not

obtained permission from the Panchayat Samithi or Zilla Parishad, as the case may be, at the time of their appointment as Branch Post Master.

6) The teacher cum Branch Post Master shall not be transferred from their working place till the end of the academic year 1980–81.

This order will come into effect immediately.

Receipt of this order should be acknowledged.

(By Order and in the name of the Governor of Andhra Pradesh)

Gurudas
Secretary to Government.

———

ఆర్ట్సు, క్రాఫ్టు ఉపాధ్యాయులకు కనీస క్వాలిఫికేషన్
యస్. యస్. సి. రద్దు

Government of Andhra Pradesh

Abstract

Secondary Education Arts and Craft Teachers Minimum general educational qualification of S. S. C. Orders Issued

Education (G) Department

G. O. Ms, No. 570 Dated 6-5-78

Read the following

1. G. O. Ms. No- 666 Education dated 18-3-1968
2. G. O. Ms. No. 699 Education dated 16-6-75.
3. G. O. Ms. No. 568 Education dated 1 5-1976
4. From the Director of Public Instruction (A P.) Hyd. Lr. No, 520/E, 74-75 dated 29-5-1975
5. From the Director of School Education (A.P) Hyd. Lr. No. 10005 E2/77 dated 6-1-78
6. Govt. Memo No. 3463/G/75-11 Edn dated 18-3 78.

ORDER:

In the G. O. first read above, Government ordered that the general educational qualification of S, S L C need not be insisted upon in respect of Drawing Masters in the G O. second read above, it was ordered that the general Educational Qualification of S S. L C / H S. C. should not be imposed on the Arts and Craft Teachers working in institutions under the local bodies and private managements who were in service prior to 13-5-64 (i. e.) the date of issue of G. O. Ms. No. 1313. Thus the general Educational qualification in respect of Drawing teachers was re-imposed by the orders in the G O second read above as the term 'Arts and Craft Teachers' includes the drawing teachers also The Government have granted extension of time for a period of two years from the date of issue of G. O. Ms. No. 568 Education dated 21-5 76. to the Arts and Craft Teachers including the drawing teachers to acquire the minimum general educational qualification. In the Govrnment Memo sixth read above, the managements of the non-Government secondary schools viz Zilla Parishads. Municipal Councils and Private managements were requested to continue the unqualified arts and craft teachers who do not have the minimum General educational qualification in service until further orders.

2. Several representations have been received from the teacher M. L. Cs. and the Arts and Craft Teachers' Associations to remove the minimum general qualification of S. S. C. in respect of Arts and Craft teachers including the drawing, Music teachers and also the Sewing instructresses. The Government have examined the matter carefully and direct that the general educational qualification of S. S. L. C. / S. S. C./ H. S. C. should not be insisted upon in respect of Arts and Craft Teachers (which includes drawing teachers, music teachers and Sewing Instructresses) who were appointed even after 13-5-1964 till the date of issue of those orders in the schools under the management of Zilla Parishads, Municipal Councils and Private Managements. These arts and craft teachers shall be deemed to have been exempted from the possession of the minimum general educational qualifications.

3. The Government direct that, in future an Arts and Craft Teacher who does not possess the minimum General Educational qualification prescribed for the post shall not be appointed in the schools under the managements of the Zilla Parishads, Municipal Councils and Private Managements. If any art and Craft teacher who does not possess the minimum general educational qualification is appointed by the managements of the non-government secondary schools will be personally held responsible and the expenditure on the pay and allowances of such teachers appointed shall be borne by the said management. The Government, in any case, will not release grant in respect of such unqualified Arts and Craft Teachers appointed by the managements of the non-government, secondary schools,

4. These orders will come into force from the date of the issue of the G. O.

(By Order and in the name of the Governor of Andhra Pradesh)

D. M. De Rebello,
Joint Secretary to Government.

— — : o : ——

( హిందీపండితుల శిక్షణ పరీక్షా ఫలితాలు )

Provisional list of successful candidates of Hindi Pandits Training Examination Held in December, 1977.

Senior grade : III Class 22 only

Compartmental pass (Under revised scheme)

1, 6 7, 8, 9, 11, 14, 16, 18, 21, 26, 30, 32, 33, 34, 35, 36, 37, 38, 45, 47 49, 50, 53, 55, 56, 59, 63, 65, 68, 69, 70, 73, 74, 75, 78, 80, 81, 83 and 88.

Practicals : 44 only

Senior grade (Under New Scheme)

Pass : Nil

Compartmental pass :

107, 108, 123, 128 134, 136, 143, 151, 153, 163, 166, 167, 172, 177, 179, 182 and 183.

Practicals 152 and 170.

# జీవిత చందాదారులు



46 శ్రీ కె. సింహాచలం
మల్కిపురం, తూ॥ గో॥ జిల్లా



187 శ్రీమతి సి. హెచ్. సుగుణమ్మ
కొమరగిరిపట్నం, తూర్పుగోదావరిజిల్లా



200 శ్రీ యం. కోటయ్య
కరవది, ప్రకాశంజిల్లా



212 శ్రీ ఎస్.టి.పి.ఎల్.ఎ.వి.ఎల్.ఎన్.
ఆచార్యులు, కంచుమర్రు, ప.గో. జిల్లా



213 శ్రీ ఎ. శ్రీరాములు
మంచిలి, ప. గో. జిల్లా



222 శ్రీ డి. వెంకటరెడ్డి
తూముకోట, మ. నగర్ జిల్లా



224 శ్రీ కె. యాదగిరి
ములకనపల్లి, ఖమ్మంజిల్లా



226 శ్రీమతి వై. ఉమాదేవి
పిఠాపురం, తూ॥ గో॥ జిల్లా



228 శ్రీ టి. కృష్ణమూర్తి
మార్కాల్, మ.నగర్ జిల్లా


1UV01A137



మహబూబ్ నగర్ జిల్లా శాఖ ధర్నా



గుంటూరు జిల్లాశాఖ తే. 5-4-78న జడ్. పి. ఆఫీసులో ప్రదర్శన



గుంటూరు జడ్. పి. అధికారులు ప్రదర్శకులకు జవాబులిస్తున్న దృశ్యం

Published by M. Venkataratnam on behalf of A. P. United Teachers Federation From U. T. F. office Akulavari Veedhi, Vijayawada-2 and Printed by him at Prajasakti Press, Vijayawada-2
Editor : M. Venkataratnam